www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -160 బుధవారం 10 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# నేపాల్‌లో హింసాకాండ

**నేపాల్ వీధుల్లో పేట్రేగిన అరాచక శక్తులు**

**మంత్రులు, నేతలపై, ఇండ్లపై దాడులు**

**పార్లమెంట్, సుప్రీం కోర్టు సహా పలు కార్యాలయాలకు నిప్పు.**

**ప్రధాని ఓలి రాజీనామా**

ఖాట్మండు : **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:** నేపాల్‌లో రెండో రోజైన మంగళవారం కూడా నిరసనలు, ఆందోళనల ఉధృతి కొనసాగింది. ప్రభుత్వ అవినీతిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, సోమవారం నాటి పోలీసుల దారుణ చర్యలను ఖండిస్తూ ప్రధాని, అధ్యక్షుడు సహా పలువురు నేతల ఇండ్లకు, పాలక పార్టీ కార్యాలయాలకు ఆందోళనకారులు నిప్పంటించారు. పార్లమెంట్ భవనాన్ని, సుప్రీం కోర్టు భవనాన్ని కూడా వదిలిపెట్టలేదు. మిగతాది 2లో...



# ఈ ఫార్ములా.. ఓ లొట్టపీసు కేసు

**మరోమారు కెటిఆర్**

**పాలమూరుకు దగా చేశారని**

**రేవంత్‌పై విమర్శలు**



హైదరాబాద్ **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:** తనపై పెట్టిన ఫార్ములా- ఈ కేసు ఒక లొట్టపీసు కేసు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోసారి చెప్పారు. ఈ విషయంలో లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం అని, సిఎం రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ పరీక్ష సిద్ధమా అంటూ సవాలు విసిరారు. ఈ పరీక్షతో ఎవరు ఏమిటో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. హైదరాబాద్‌కి ఫార్ములా- ఈ రేసు తీసుకురావడానికి తాను అన్ని ప్రయత్నాలు చేశానని చెప్పారు. ఈ రేసు కోసం ప్రభుత్వం నుండి రూ. 46 కోట్లు- ఇవ్వాలని తానే ఆదేశాలు ఇచ్చానని, ఆ డబ్బులు నేరుగా నిర్దేశిత ఖాతాలోకి చేరాయని తెలిపారు. ఇందులో రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదని, ప్రతి రూపాయికి లెక్క ఉందని అన్నారు.

# వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

**ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి**

**రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి**

**కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి**

న్యూఢిల్లీ. **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ- అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. మిగతాది 2లో...



# నిందితులను ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతివ్వండి

**ఈ-కార్ రేసింగ్ కేసుపై ప్రభుత్వానికి ఏసీబీ లేఖ**



హైదరాబాద్ **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో నిందితులను ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతినివ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఏసీబీ అధికారులు లేఖ రాశారు. ఈ-కార్ రేసింగ్‌కు సంబంధించి దర్యాప్తు పరంగా అనేక వివరాలను,మిగతాది 2లో...

# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

**- మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి**

**- కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించంది**

**- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం**

హైదరాబాద్ **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:** గ్రూప్-1 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు మంగళవారం కీలక తీర్పు చెప్పింది. మెయిన్స్ పరీక్ష పేపర్లను పున్ణమూల్యాంకనం చేయాలని




# కూటమిలో జోష్

**అనంతపురంలో టీమ్ ఎన్డీఏ తొలిసభకు ఏర్పాట్లు పూర్తి**

**అధికారంలోకి వచ్చాక ఎన్డీఏ పార్టీల తొలి ఉమ్మడి సభ**

**అనంతపురంలో 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో భారీ బహిరంగ సభ**


**హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**15 నెలల పాలన, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ**

**సుమారు 3.5 లక్షల మంది హాజరవుతారని అంచనా**

**కూటమి ఐక్యతను చాటేలా సభ నిర్వహణ**

అమరావతి **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:** 15 నెలల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో తొలిసారి రాష్ట్రంలోని మూడు ఎన్డీఏ పార్టీలు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నాయి. అనంతపురంలో 'సూపర్ సిక్స్ - సూపర్ హిట్' పేరిట నిర్వహిస్తున్న ఈ భారీ సభకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. అధికారంలోకి వచ్చాక తొలిసారి టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా రాజకీయ సభను నిర్వహిస్తున్నాయి. ఎన్డీఏ కూటమి తొలి ఉమ్మడి సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, రాష్ట్ర బీజేపీ అగ్రనేతలు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ తదితరులు హాజరు కానున్నారుమిగతాది 2లో...




# 17వ ఉపరాష్ట్రపతిగా సీపీరాధాకృష్ణన్

**ఎన్డీఏ అభ్యర్థికి 452 ఓట్లు,**

**ఇండీ కూటమి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు**

న్యూఢిల్లీ **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:**దేశ 17వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. ఎన్‌డీఏ అభ్యర్థి అయిన ఆయనకు 452 ఓట్లు రాగా, ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపొందారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన పోలింగ్ మంగళవారం పార్లమెంట్ హౌస్‌లోని వసుధ రూమ్ నెంబర్ ఎఫ్ 101లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది.మిగతాది 2లో...



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కూటమిలో జోష్

.(మొదటి పేజీ తరువాయి)

బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ భారీ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 3.5 లక్షల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. కూటమికి కంచుకోటగా నిలిచిన అనంతపురం జిల్లా ఈ సభకు వేదికైంది. రాష్ట్రంలో ఎన్డీఏ పార్టీలు నిర్వహించే తొలి రాజకీయ సభ కావటంతో దీన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఏడాది కాలంలోనే అత్యంత కీలకమైన నిర్ణయాలతో పాటు ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తి చేసి ప్రజలకు సంక్షేమం అందించటంపై ఈ సభలో ప్రధానంగా మూడు పార్టీల నేతలు ప్రస్తావించనున్నారు.
ఉమ్మడిగా అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలతో ఇప్పటికే లక్ష కోట్ల రూపాయలకు పైగా సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరింది. అలాగే రాష్ట్రంలో అమరావతి, పోలవరం, పోర్టులు, ఎయిర్ పోర్టు ప్రాజెక్టులు సహా వేర్వేరు అభివృద్ధి కార్యక్రమాల ప్రాజెక్టులు పట్టాలెక్కి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకోనున్న అంశాలను ఈ వేదిక ద్వారా కూటమి పార్టీల అగ్రనాయకత్వం ప్రజలకు వివరించనుంది.

సూపర్ సిక్స్ పథకాల చిహ్నంతో వేదిక
కూటమి సర్కారు అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన లోగోతో రూపొందించిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ తో వేదికను తీర్చిదిద్దారు. 100 అడుగుల పొడవు, 60 అడుగుల వెడల్పుతో ఏర్పాటు చేసిన వేదికపై సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేశ్ తో పాటు బీజేపీ రాష్ట్ర నాయకత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆసీనులయ్యేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. సభ నిర్వహిస్తున్న 70 ఎకరాల ప్రాంగణంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ పేరిట జెండాలను, హోర్డింగ్ లను ఏర్పాటు చేశారు.
ఇక వేదిక ప్రాంగణానికి దారితీసే మార్గాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ, లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరుల ఫ్లెక్సీలను పార్టీ శ్రేణులు ఏర్పాటు చేశాయి. అనంతపురంలోని ప్రధాన కూడళ్లతో పాటు దారి పొడవునా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన జెండాలు, తోరణాలతో సభకు వచ్చేవారిని ఆహ్వానించేలా స్వాగత ఏర్పాట్లు చేశారు.
మూడు పార్టీల తరపున ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో అనంతపురంలో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. అలాగే భారీస్థాయిలో జనం తరలిరానున్న నేపథ్యంలో తాగునీరు, భోజనాలకు ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడే ఆహారం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

# నేపాల్‌లో హింసాకాండ

(మొదటి పేజీ తరువాయి)

పలువురు మంత్రులు, పార్టీల నేతలపై దాడులు కూడా జరిగాయి. ముఖంపై రక్తమోడుతూ, తగలబడుతున్న ఇండ్ల వద్ద కూలబడిపోయిన నేతలకు సంబంధించి పలు దృశ్యాలు, వీడియోలు బయటకు వచ్చాయి. కాంతిపూర్ పబ్లికేషన్స్, ఖాట్మండు పోస్ట్ వంటి పత్రికల కార్యాలయాలు కలిగిన భవనానికి కూడా ఆందోళనకారులు నిప్పంటించారు. ఖాట్మండు లోయలోని మూడు జిల్లాల్లో ఉదయం నుంచి కర్ఫ్యూను విధించినప్పటికీ ఆందోళనకారులు ఏమాత్రమూ పట్టించుకోలేదు.

**ప్రధాని రాజీనామా**

కాగా, దేశంలో నెలకొన్న అరాచక పరిస్థితుల నేపథ్యంలో మంగళవారం ప్రధాని కె.పి.శర్మ ఓలి తన పదవికి రాజీనామా చేశారు. 'సమస్యకు ఒక పరిష్కారాన్ని కనుగొనేందుకు వీలుగా, రాజకీయంగా దీన్ని పరిష్కరించడంలో సాయపడేందుకు" తాను రాజీనామా చేసినట్టు ఓలి ప్రకటించారు. ఆయన రాజీనామాను అధ్యక్షుడు వెంటనే ఆమోదించారు.
ఈ పరిస్థితుల్లో సైన్యం చేతుల్లోకి పగ్గాలు వెళ్ళేలా కనిపిస్తోంది. మంత్రులు, ఇతర నేతలను ఆర్మీ బ్యారక్స్‌లోకి తరలిస్తున్నట్లు వార్తలందాయి. మంత్రుల ఇండ్లపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో హెలికాప్టర్ల ద్వారా వారిని తరలిస్తున్నట్టు ఖాట్మండు పోస్ట్ తెలిపింది. ఆందోళనలు, నిరసనలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడాన్ని ఖండిస్తూ ఆరోగ్య శాఖ మంత్రి రాజీనామా చేశారు.
దేశంలో సామాజిక మాధ్యమాలపై విధించిన నిషేధాన్ని ప్రభుత్వం ఎత్తివేసినప్పటికీ ఆందోళనకారులు తమ ఆందోళన లను విరమించలేదు. ప్రధానంగా జెడ్ జనరేషన్ ప్రభుత్వ అవినీతిని తీవ్రంగా ఖండిస్తోంది. సోమవారం నాడు ఉధృతంగా ప్రారంభమైన నిరసనలు, ఆందోళ నల్లో 19మంది మరణించగా, 400మందికి పైగా గాయపడ్డారు.

**సంయమనం పాటించాలి : ఆర్మీ విజ్ఞప్తి**

సంయమనం పాటించా లంటూ ఆందోళనకారులకు ఆర్మీ విజ్ఞప్తి చేసింది. దేశ సార్వభౌమాధికా రానికి, ప్రాదేశిక సమగ్రతకు కట్టుబడి వున్నామని ప్రకటించింది. తాజా పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా వుండి, దేశ ఐక్యతను, సామాజిక సామరస్యతను కాపాడాలని కోరింది. అరుదైన రీతిలో నేపాల్ ఆర్మీ, ఇతర భద్రతా సంస్థల చీఫ్‌లు కలిసి సంయుక్తంగా ప్రజలను సంయమనం పాటించాలంటూ విజ్ఞప్తి చేశారు. జాతీయ ఆస్తులను కాపాడుకోవాలని కోరారు. ఈ ప్రకటనపై ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్దల్, చీఫ్ సెక్రెటరీ ఏక్‌నారాయణ్, హోం కార్యదర్శి, సాయుధ పోలీసు బలగాల చీఫ్ ప్రభృతులు సంతకాలు చేశారు.

**బట్టలు ఊడదీసి నడిరోడ్డుపై లాక్కెళుతూ**

%నేపాల్ డిప్యూటీ ప్రధాని, ఆర్థికమంత్రి విష్ణుప్రసాద్ పౌడల్‌పై నిరసనకారులు చేయి చేసుకున్నారు. ఆయన బట్టలు కూడా ఊడదీసి కొంతమంది వ్యక్తులు ఆయన కాళ్లూ, చేతులుపట్టుకుని ఈడ్చుకుని వెళు తున్న వీడియోలు బయటకు వచ్చాయి. మాజీ మంత్రి ఏక్‌నాథ్ ఖకాల్‌ను కూడా అలాగే బట్టలూడదీసి వీధుల్లో ఈడ్చుకువెళ్ళారు.

**విదేశాంగమంత్రి నిర్బంధం**

పాలక సంకీర్ణంలో భాగస్వామి అయిన నేపాలీ కాంగ్రెస్ నేత షేర్ బహదూర్ దేబా, ఆయన భార్య, ప్రస్తుత విదేశాంగ మంత్రి అర్జూ రాణా దేబాలపై వారి నివాసంలోనే దాడి జరిగింది. వారిని ఆందోళనకారులు తొలుత తమ కస్టడీలో అట్టిపెట్టుకు న్నారు. ఇంటిని మొత్తంగా విధ్వంసం చేశారు. తర్వాత మండుతున్న ఇంటి నుండి మంత్రిని తరలించారు.

# వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు. ఈ భేటీ-లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు- ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు- అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు-, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో అనేక లోపాలకు పాల్పడిందన్నారు. ఆచరణలో అనేక అవకతవకలు జరిగాయని గుర్తించినట్టు తీర్పులో పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు, వాళ్లు సమర్పించిన పత్రాల పరిశీలన, విశ్లేషణ తరువాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను కమిషన్ పారదర్శకంగా నిర్వహించలేదని తేలిందన్నారు. కమిషన్ పారదర్శకత, సమగ్రతను కొనసాగించలేదనీ, పక్షపాతంతో వ్యవహరించిందని తప్పుపట్టారు. కమిషన్ ఉద్యోగ నియామక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. నిర్లక్ష్యం, అసమర్థత కనబడ్డాయన్నారు. నిరుద్యోగ యువత ఎంతో శ్రమించి గ్రూప్ -1 ఉద్యోగం సాధించాలనే ప్రయత్నాలకు అవరోధం కల్పించిందన్నారు. నిత్యం పది గంటలకుపైగా చదువుకోవడం, కోచింగ్ సెంటర్స్‌కు వెచ్చించడం, ఉన్న ఉద్యోగానికి రాజీనామా చేసి చదివిన అభ్యర్థులకు నిరాశ చేకూర్చిందన్నారు. మూల్యాంకన వ్యవహారంతోపా టు విధానపరంగా కూడా కమిషన్ లోపాలకు పాల్పడిందన్నారు. గతంలో రెండుసార్లు గ్రూప్-1 పరీక్ష రద్దు అయ్యాయనీ, ఈ మేరకు హైకోర్టు వెలువరించిన తీర్పుల తర్వాత కమిషన్‌లో మార్పులు రాలేదన్నారు. గత మార్చి 10వ తేదీన వెలువరించిన తుది మార్కుల జాబితాను, 30వ తేదీ నాటి జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌లను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. సంజరు సింగ్-యు.పి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో సుప్రీం కోర్టు తీర్పులోని సూచనల మేరకు మోడరేషన్ పద్ధతిలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల సమాధాన పత్రాలను మాన్యువల్‌గా తిరిగి మూల్యాంకనం చేయాలని కమిషన్‌ను ఆదేశించారు. ఇలా చేశాకే ఫలితాలను వెల్లడించి నోటిఫికేషన్‌కు అనుగుణంగా పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఒకవేళ పున్ణ మూల్యాంకనం చేయలేకపోతే, గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను రద్దు చేయాలనీ, ప్రిలిమ్స్ పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులకు తిరిగి మెయిన్స్ పరీక్ష జరపాలన్నారు. గత ఏడాది ఫిబ్రవరి 19వ వెలువడిన ఉద్యోగ నోటిఫికేషన్ (నెం.02/2024) మేరకు పరీక్షలను నిర్వహించాలన్నారు. ఈ ప్రక్రియ 8 నెలల్లోగా పూర్తి చేయాలన్నారు. జనరల్ ర్యాకింగ్స్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. తమ తీర్పుకు అనుగుణంగా మళ్లీ మూల్యాంకనం చేయాలని, పున్ణ మూల్యాంకనం సాధ్యం కాకపోతే మళ్లీ మెయిన్స్ నిర్వహించాలన్నారు. 2024 సంవత్సరం ఫిబ్రవరి 19వ తేదీన 563 గ్రూప్ -1 పోస్టుల భర్తీకి సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్‌కు అనుగుణంగానే తిరిగి పోస్టుల భర్తీ ఉండాలన్నారు. అదే ఏడాది మే/జూన్ నెలల్లో ప్రిలిమ్స్, అక్టోబర్‌లో మెయిన్స్ పరీక్షలు జరిగాయనీ, ఈ ఏడాది మార్చిలో మెయిన్స్ ఫలితాలు వెలువడ్డాయనీ, గత ఏప్రిల్‌లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికేషన్ వెరిఫికేషన్ కూడా పూర్తైందని తీర్పులో ప్రస్తావించారు. అర్హత సాధించిన పలువురు అభ్యర్థులు పోస్టింగుల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో అవకతవకలు, అక్రమాలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు, న్యాయమూర్తి టీజీపీఎస్సీకి రెండు సూచనలు చేశారు. మెయిన్స్ అభ్యర్థుల పేపర్లు పున్ణ మూల్యాంకనం చేయాలని, పున్ణ మూల్యాంకనం సాధ్యం కాకపోతే మళ్లీ మెయిన్స్ నిర్వహించాలని కమిషన్‌ను ఆదేశించారు. ఇదిలా ఉండగా, సింగిల్ జడ్జి తీర్పుపై ద్విసభ్య ధర్మాసనం ఎదుట అప్పీల్ దాఖలు చేయాలనే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

# 17వ ఉపరాష్ట్రపతిగా సీపీరాధాకృష్ణన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభానేత జేపీ నడ్డా, రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ నేత సోనియా గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్, ఎన్సీపీ ఎంపీ శరద్‌పవర్, సీపీఐ(ఎం) ఎంపీలు జాన్ బ్రిట్టాస్, కె. రాధాకృష్ణన్, అమ్రారామ్, ఎస్.వెంకటేషన్, కేంద్ర మంత్రులతో సహా వివిధ పార్టీలకు చెందిన 767 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన తరువాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. అనంతరం ఉపరాష్ట్రపతి ఎన్నిక రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సెక్రెటరీ జనరల్ పీసీ మోడీ ఫలితాలను వెల్లడించారు. మొత్తం 767 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 98.2 శాతం ఓట్లు పోలయ్యాయని అన్నారు. అందులో 752 ఓట్లు చెల్లుబాటు కాగా, 15 ఓట్లు చెల్లనివిగా పీసీ మోడీ తెలిపారు. ఎంపీ ఓటు వేయడానికి నిరాకరించడంతో ఒక పోస్టల్ బ్యాలెట్ రద్దు చేసినట్టు పేర్కొన్నారు. రాధాకృష్ణన్‌కు మొదటి ప్రాధాన్యత ఓట్లు 452 రాగా, బి. సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయని తెలిపారు. దేశ ఉపరాష్ట్రపతి పదవికి సీపీ రాధాకృష్ణన్ ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ఎన్నికల ఫలితాలను కేంద్ర ఎన్నికల సంఘానికి అందజేస్తామని పీసీ మోడీ తెలిపారు.

## రాధాకృష్ణన్‌కు పలువురు అభినందనలు

దేశ 17వ ఉపరాష్ట్రపతిగా గెలుపొందిన సీపీ రాధాకృష్ణన్‌కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షాతో పాటు ఇతర కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సంప్రదాయాలను రాధాకృష్ణన్ కాపాడతారని, ప్రతిపక్షాలకు సరైన సమయం కేటాయిస్తారని ఆశిస్తున్నానని ఖర్గే అన్నారు.

టీజీపీఎస్సీని ఆదేశించింది. ఇప్పటికే ప్రకటించిన తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాకింగ్ జాబితాలను రద్దు చేసింది. మెయిన్స్ అభ్యర్థుల పేపర్లు పున్ణమూల్యానం చేసి అర్హుల జాబితాను ప్రకటించాలని ఆదేశించింది. ఆ తరువాత నోటిఫికేషన్‌లో పేర్కొన్న మేరకు 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపింది. సుప్రీం కోర్టు సంజరు సింగ్ వర్సెస్ యూపీఎస్సీ కేసు తీర్పులోని గైడ్‌లైన్స్ మేరకు మోడరేషన్ విధానంలో పున్ణమూల్యాంకాన్ని మాన్యువల్ పద్ధతిలో చేయాలని సూచించింది. పున్ణమూల్యాంకనం చేయలేకపోతే తిరిగి గ్రూప్-1 పరీక్షను నిర్వహించాలని ఆదేశించింది. ఈ ప్రక్రియ మొత్తం ఎనిమిది నెలల్లోగా పూర్తి చేయాలని నిర్దేశించింది. గ్రూప్-1 మూల్యాంకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై రెండు ఆప్షన్స్‌తో కూడిన కీలక తీర్పును హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు మంగళవారం వెలువరించారు. గ్రూప్-1 మూల్యాంకనం తిరిగి నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కొందరు అభ్యర్థులు, ఉద్యోగ ఎంపిక ప్రక్రియ మొదలయ్యే దశలో కోర్టు జోక్యం చేసుకోరాదని మరికొందరు అభ్యర్థులు దాఖలు చేసిన సుమారు 20 పిటిషన్లపై న్యాయమూర్తి సుదీర్ఘంగా వాదనలు విన్నాక తీర్పును గత జులై 7న వాయిదా వేశారు. మంగళవారం 222 పేజీల తీర్పును వెలువరించారు.

## మావోయిస్ట్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తిరుపతి
## తిరుపతి అలియాస్ దేవ్‌జీ స్వస్థలం కోరుట్ల

ఖమ్మం **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:**మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన తిపిరి తిరుపతి అలియాస్ దేవ్'జీని ఆ పార్టీ కేంద్ర కమిటీ- సభ్యులు ఎన్నుకున్నట్లు- సమాచారం. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికారిక నియామక లేఖ విడుదల చేసినట్లు- ప్రచారం జరిగినా, ఆ లేఖ వెలుగులోకి రాలేదు. అయితే ఈ నియామక విషయం మంగళవారం ప్రచారంలోకి వచ్చింది. మావోయిస్టు జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఇటీవల ఎన్కౌంటర్లో మరణించిన అనంతరం కొద్ది నెలలుగా మావోయిస్టు దళపతి నియామకం జరగలేదు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల అనంతరం, తాజాగా తెలంగాణ దళిత కుటుంబానికి చెందిన తిరుపతి నియామకం వెలుగులోకి వచ్చింది. మావోయిస్టు పార్టీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎందరో దళ సభ్యులు కీలక నాయకులుగా పనిచేసిన చరిత్ర ఉంది. తాజాగా మళ్లీ తెలుగువాడికే మావోయిస్టు పార్టీ దళపతిగా అవకాశం లభించడం ప్రత్యేకతను సంతరించుకుంది. మావోయిస్టు పార్టీ నూతన జాతీయ ప్రధాన కార్యదర్శి తిపిరి తిరుపతి అలియాస్ దేవ్'జీ... సంజీవ్, చేతన్, రామన్న, దేవ్'జీ అనే పేర్లతో దళంలో కీలక బాధ్యతలు పోషించారు. అయితే చిరకాలంగా దళంలో దేవ్'జీ అనే పేరే వాడకంలో ఉంది. కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం సమయంలో ఆర్ఎస్ యూ అధ్యక్షునిగా తిరుపతి పనిచేశారు. అనంతరం 1983లో కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ తీసుకున్నారు. 1984లో ఆయనను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్'కు తరలించగా,బెయిల్'పై ఇంటికి వచ్చిన తిరుపతి అడ్వకేట్'ను కలిసి వస్తానని వెళ్లి, మళ్లీ ఇంతవరకు తిరిగి రాలేదు. దళంలోకి వెళ్లిన తర్వాత కుటుంబ సభ్యులు ఆయన్ని కలవాలని ఎంత ప్రయత్నించినా వీలు కాలేదు. అయన కూడా స్వగ్రామానికి రావడానికి, బంధువులకు కలవడానికి ప్రయత్నించలేదు. దళంలో చేరిన తిరుపతి మొదట మహారాష్ట్రలోని గడిచిరోలి జిల్లా కార్యదర్శిగా సంజీవ్ పేరుతో పనిచేశారు.

## నిందితులను ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ఆధారాలను నిందితుల నుంచి సేకరించటం జరిగిందని ఈ సందర్భంగా లేఖలో ఏసీబీ అధికారులు పేర్కొన్నట్టు తెలిసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ-కార్ రేసింగ్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా దీని నిర్వహణ కోసం ఇంగ్లాండ్‌కు చెందిన కంపెనీకి రూ.54 కోట్లను చెల్లించారనీ, అయితే ఇందుకు ప్రభుత్వపరమైన నిబంధనలు, మార్గదర్శకాలను ఏ మాత్రమూ పట్టించుకోలేదని కూడా వివరించినట్టు సమాచారం. ముఖ్యంగా హెచ్ఎండీఏ నుంచి కార్ రేసింగ్‌ను నిర్వహించటానికి గానూ రూ.54 కోట్ల మేర చెల్లింపులు జరిపారనీ, ఈ విషయంలో ఆర్బీఐ నుంచి ఎలాంటి అనుమతులూ పొందలేదనీ, అందుకు గానూ రూ.7 కోట్లను జరిమానాగా ఆర్బీఐ రాష్ట్ర ప్రభుత్వానికి విధించిందని కూడా పేర్కొన్నారని తెలిసింది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై సమగ్ర విచారణ జరపాలని ఏసీబీని ఆదేశించింది. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు దర్యాప్తును చేపట్టి ఈ-కార్ రేసింగ్‌తో సంబంధమున్న అప్పటి రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల శాఖ మంత్రి, ప్రస్తుత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ప్రధాన నిందితుడిగా, అప్పటి హెచ్ఎండీఏ డైరెక్టర్, ప్రస్తుత సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను రెండో నిందితుడిగా, హెచ్ఎండీఏ సీఎఫ్ఓ బి.రెడ్డిని మూడో నిందితుడిగా పేర్కొంటూ ఎఫ్ఐఆర్‌ను కూడా నమోదు చేసింది. పైన పేర్కొ న్నవారితో పాటు ఈ-కార్ రేసింగ్‌ను నిర్వహించిన ఇంగ్లాండ్ కంపెనీ నెక్స్ట్ జెన్ సీఈఓ కిరణ్‌లను కూడా విచారించింది. మొత్తమ్మీద తాము ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నిందితులను ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతులివ్వాలని తాజాగా ప్రభుత్వానికి ఏసీబీ అధికారులు లేఖ రాసినట్టు తెలిసింది. దీనిపై ప్రభుత్వం ఇచ్చే అనుమతి కోసం ఏసీబీ అధికారులు ఎదురు చూస్తున్నట్టు సమాచారం

## ఈ ఫార్ములా..ఓ లొట్టపీసు కేసు

అలాంటప్పుడు అవినీతి ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రాసిక్యూషన్ చేసినా, ఛార్జిషీట్లు- వేసినా ఏమీ చేయలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారెంటీలపై పోరాడుతామని పునరుద్ఘాటించారు. గతంలో రూ. 50 లక్షల నోట్ల కట్టలతో కెమెరాలకు అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి గురించి కూడా ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. ప్రజల సమస్యల నుండి దృష్టి మళ్లించడానికి ప్రభుత్వం ఫార్ములా-ఈ కేసును ముందుకు తెచ్చిందని ఆరోపించారు. కానీ తాము మాత్రం ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని కెటిఆర్ స్పష్టం చేశారు. ఇకపోతే పాలమూరు ప్రాజెక్టు వెనుకబాటు-కు కాంగ్రెస్, టిడిపి కారణమని గతంలో సిఎం రేవంత్ రెడ్డి అన్నారని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి మీద ఆశతో పాలమూరు ప్రజలు 12 సీట్లు- ఇచ్చారని అన్నారు. జడ్చర్లలో కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేసి ఇచ్చామని, మిగతా 10 శాతం పనులు పూర్తి చేస్తే 12 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ వచ్చి 22 నెలలు గడిచినా పాలమూరుకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో లో 10 మంది ఎమ్మెల్యేలు చేరారని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారని, 10 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకోవడానికి మొహమాటం ఎందుకు? అని కెటిఆర్ నిలదీశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 10 సెప్టెంబర్ 2025

# సామాజిక తెలంగాణ సాధనే ధ్యేయం..





**ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కేసీఆర్ కు షాక్ ఇచ్చిన కవిత..**

**తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఓటు వేయాలని కవిత విజ్ఞప్తి..**

**తెలంగాణ జాగృతి కార్యాలయంలో కాళోజీ జయంతి, చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం..**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** సామాజిక తెలంగాణ సాధనే తమ ధ్యేయమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఈ ప్రక్రియలో కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తినే ఆదర్శంగా తీసుకుంటామని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం గొంగళి పురుగునైనా ముద్దు పెట్టుకుంటానని కేసీఆర్ చెప్పిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. తాము కూడా సామాజిక తెలంగాణ కోసం ఎంతటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొంటామన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సామాజిక తెలంగాణ కోసం లెఫ్ట్ వింగ్, రైట్ వింగ్ నాయకులు, మేధావులను కలుస్తామన్నారు. సమాజంలో అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకొని తెలంగాణ సమాజాన్ని మరింత పటిష్ఠం చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. మూడో సారి గెలిస్తే కేసీఆర్ సామాజిక తెలంగాణ చేసే వారని కవిత అన్నారు. వారి అజెండాను జాగృతి ద్వారా ముందుకు తీసుకెళ్తామన్నారు.

### కేసీఆర్ కు షాక్

ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి కేసీఆర్ కు కవిత షాక్ ఇచ్చారు. బీఆర్ఎస్ మద్దతివ్వని జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వానికి కవిత మద్దతు పలికారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పార్టీలకు అతీతంగా తెలంగాణ బిడ్డగా భావించాలని సూచించారు. రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించి ఎంతో అవగాహన ఉన్నఆయన ఉపరాష్ట్రపతి గా ఎన్నికైతే...ఆ పదవికే వన్నె తెస్తారన్నారు. ఎన్నికల కమిషనర్ గా టీఎన్ శేషన్ గతంలో ఆ పదవికి ఎలా వన్నె తెచ్చారో..జస్టిస్ సుదర్శన్ రెడ్డి కూడా ఆ విధంగా పదవికి వన్నె తెస్తారని కవిత ఆశాభావం వ్యక్తం చేశారు.

### రేవంత్ అవినీతి ని ప్రశ్నిస్తాం

మొన్నటి వరకు కాళేశ్వరం కూలిందన్న రేవంత్ రెడ్డి..అదే ప్రాజెక్ట్ లోని మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్ కు నీళ్లు ఎలా తెస్తున్నారని కవిత ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్ లో రేవంత్ రెడ్డి భారీగా అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్ కు నీళ్లు తెస్తే 1500 కోట్లు మాత్రమే ఖర్చు అవుతాయని గుర్తు చేశారు. కానీ మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తెస్తామంటూ రూ. 7500 కోట్లు ఖర్చు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. మేఘా కృష్ణారెడ్డి మరిన్ని మేడలు కట్టేందుకు రేవంత్ సహకరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల సొమ్ము రేవంత్ ఇంటి సొమ్ము కాదన్నారు. ప్రాజెక్ట్ విలువ రూ. 7500 కోట్లకు ఎందుకు చేరిందో చెప్పే వరకు ప్రశ్నిస్తామన్నారు.



### ప్రజల్లో స్ఫూర్తి నింపిన కాళోజీ, చాకలి ఐలమ్మ

కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కవిత నివాళులు అర్పించారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగాను ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడారు. తెలంగాణ ప్రజలను కదలించిన కవి కాళోజీ అని అన్నారు. పుట్టుక నీది, చావు నీది బతుకంతా తెలంగాణది అని ఆయన మనలో స్ఫూర్తి నింపారని అన్నారు. కవికి మరణం ఉండదని..కాళోజీ అనుసరించిన విలువలు, కవిత్వం ఇప్పటికీ ఆయనను గుర్తు చేసుకునేలా చేస్తున్నాయన్నారు. ఒక మహిళ అనుకుంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. అలాంటి వీరత్వం తెలంగాణ రక్తంలోనే ఉందని...చాకలి ఐలమ్మ స్ఫూర్తి తో ముందుకు కదలాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రముఖ కవులు, రచయితలు ఉషారాణి, డాక్టర్ కాంచనపల్లి, డాక్టర్ చమన్ సింగ్, లక్ష్మీ నారాయణ, తిరుమల శ్రీనివాస్ ఆర్య, తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 22న మాదిగల కృతజ్ఞత సభ పత్రిక ఆవిష్కరణ



**ప్రజావినికిడి, (నాంపల్లి):** ఎస్సీ వర్గీకరణకు చట్టం చేసిన తెలంగాణ ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసిరిపాటి బ్రహ్మయ్య మాదిగ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సెప్టెంబర్ 22న రవీంద్ర భారతిలో జరిగే "మాదిగల కృతజ్ఞత సభ"పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ, గత 30 ఏళ్ల నుండి నిర్విరామంగా పోరాడుతున్న మాదిగల వర్గీకరణకు నేడు తెరపడిందని అన్నారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను చేసుకోవచ్చని చెప్పడం సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పై నేడు సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయడంపై హర్ష వ్యక్తం చేశారు. నాడు 1994లో ప్రకాశం జిల్లాలో ప్రారంభమై 2024 తీర్పు వెలువడటం సంతోషంగా ఉందన్నారు. గత ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి వీరి హయాంలో కొలిక్కి రావడంపై నేడు రేవంత్ పరిపాలనలో తెరపడిందని కొనియాడారు. సెప్టెంబర్ 22న రవీంద్ర భారతిలో జరిగే "మాదిగల కృతజ్ఞత సభ"కు సీఎం రేవంత్ రెడ్డి, దామోదర రాజనరసింహ, ఇతర మంత్రులు హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనీ మాదిగలందరూ, ఎమ్మార్పీఎస్ నేతలు కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా కాంతి కిరణ్



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** మంగళవారం రోజు నూతనంగా రాష్ట్ర ఎస్సీ మోర్చాఅధ్యక్షులుగా నియమితులైన కాంతి కిరణ్‌కు భాగ్యనగర్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులుశ్రీ పాగ రాజేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ మోర్చారాష్ట్ర అధికార ప్రతినిధి జనపాల మధు, భాగ్యనగర్ జిల్లా కార్యదర్శి మాచర్ల పవన్‌కుమార్ గారు, డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శిచెరుకు నర్సింగ్ రావు, దర్శనం ప్రసాద్ తదితరులుసన్మానించడం జరిగింది.

## ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలకు దూరం..

**సెక్యూరిటీ లేకుండా రాష్ట్ర మంత్రులు ఎందుకు తిరగడం లేదు..**
**-బిజెపి నాయకురాలు ఎం.రాజేశ్వరి..**




**ప్రజావినికిడి,(మెట్టుగూడా):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకుండా బిజెపి రాష్ట్ర నాయకులు అడ్డుకుంటున్నారని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ ల భాగోతాన్ని బయటపెట్టి బట్టలు ఊడదీస్తామని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీతక్క, కొండా సురేఖలు చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని బిజెపి రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి విమర్శించారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పిస్తే మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిన విషయాన్ని పీసీసీ అధ్యక్షుడు మంత్రులు గుర్తు ఎరగాలని అన్నారు. ఇప్పుడు రేవంత్ సర్కార్ ముస్లింల మెప్పుకోసం బీసీల ముసుగులో 10% రిజర్వేషన్లు కల్పించి బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని బీసీల నుండి ముస్లింలను తొలగిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ చేయించే బాధ్యత మాదేనని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయులు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందనే భయంతోనే బీసీ రిజర్వేషన్ ముసుగులో కాంగ్రెస్ దొంగ నాటకాలు ఆడుతుందని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ ని సెక్యూరిటీ లేకుండా వస్తావా అని ప్రశ్నించిన పిసిసి అధ్యక్షుడు రాష్ట్ర మంత్రులు వారి పర్యటనల సందర్భంగా బిజెపి నాయకులను ముందస్తు అరెస్టులు ఎందుకు చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి దేవుళ్ల పేరు చెప్పుకొని ఓట్లు అడుక్కునే బిచ్చగాలని విమర్శించిన కాంగ్రెస్ నాయకులు ముస్లింల ఓట్ల కోసం ఎందుకు తహతలాడుతున్నారో సమాధానం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయనందున ప్రజాక్షేత్రంలో దోషులుగా మిగిలిపోతామనే భయంతో స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా కేంద్ర ప్రభుత్వంపై బీజేపీ పార్టీపై బురదజల్లెందుకు అవాకులు చవాకులు పేల్చుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు, మంత్రులను సెక్యూరిటీ లేకుండా తిరగకుండా చేయడానికి యూరియా కోసం ఇబ్బందులు పడే రైతులు చాలని అన్నారు.

# రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు..

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ..**








**ప్రజావినికిడి,(హైదరాబాద్):** కూసుమంచి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టమైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నాం. పేదలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ధ్యేయం. రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకన్‌గూడెం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో రూ. 1.33 కోట్లతో కిష్టాపురం..నర్సింహులగూడెం పీఆర్ రోడ్డుకు, కిష్టాపురం గ్రామంలో రూ. 1.61 కోట్లతో కిష్టాపురం%-%పోచారం పీఆర్ రోడ్డుకు, రూ. 2.40 కోట్లతో కిష్టాపురం%-%ముత్యాలగూడెం పీఆర్ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. జుజ్జులరావుపేటలో రూ. 88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బి రోడ్డును మల్లాయిగూడెం పీఆర్ రోడ్డుతో కలిపే బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకుఆదేశించారు. కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాండ్ బజార్‌ను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఒక టన్ను గోదావరి ఇసుకను రూ. 1100కు, ఇతర అవసరాలకు టన్ను రూ. 1300కు అందుబాటులో ఉంచాం అని మంత్రి తెలిపారు. అనంతరం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నేలకొండపల్లి మండలానికి చెందిన 42, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 82 మొత్తం 124 మందికి కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేశారు. కూసుమంచి మండలానికి చెందిన 18 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల 15 వేల కోట్ల రూపాయల అప్పు చేసి పేదలపై భారాలు మోపింది. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని వదిలేసింది. కానీ వేల కోట్లు దండుకోవచ్చని కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ ఖర్చుతో కట్టారు. ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం భిన్నంగా పేదల కోసం నిజాయితీగా పనిచేస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం అని గుర్తు చేశారు. ఇల్లు అవసరమైన ప్రతి అర్హుడి కల నెరవేర్చే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని పొంగులేటి భరోసా ఇచ్చారు.

## నార్సింగి మున్సిపాలిటీలో ఏసీబీ దాడులు..

### 4 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మహిళా అధికారిని..





**ప్రజావినికిడి, (గండిపేట):సెప్టెంబర్ 9:**నార్సింగి మున్సిపాలిటీలో 4 లక్షల లంచం తీసుకుంటూ టౌన్ ప్లానింగ్ అధికారిని మణిహారిక ఏసీబీ అధికారులకు పట్టు పడ్డారు.రంగారెడ్డి జిల్లా,గండిపేట మండల పరిధిలోని నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మణిహారిక ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా మంగళవారం పట్టుబడ్డారు. ఒక ప్లాట్‌కు సంబంధించిన ఎల్.ఆర్.ఎస్.కోసం నార్సింగి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిని ఓ వ్యక్తి నుంచి రూ.5 లక్షల లంచం డిమాండ్ చేశారు.ఇందులో భాగంగా,ఆమె రూ.4 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటన ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకా కొనసాగుతున్న అవినీతికి అద్దం పడుతోంది.ప్రభుత్వ అధికారులు ప్రజల నుంచి లంచాలు డిమాండ్ చేయడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం అనేది సమాజంలో ఒక పెద్ద సమస్యగా మారింది. ఏసీబీ అధికారులు వరుసగా దాడులు చేస్తున్నప్పటికీ, అవినీతికి పాల్పడుతున్న అధికారుల తీరు మారకపోవడం విచారకరం.అవినీతిని నిర్మూలించడానికి ఏసీబీ నిరంతరం కృషి చేస్తోంది.ప్రజలు కూడా ఏ అధికారి లంచం డిమాండ్ చేసినా భయపడకుండా ఏసీబీకి ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడటానికి ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 ఎల్లప్పుడూ అందుబాటులో ఉంది. ఈ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే,ఏసీబీ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటారు.ప్రజల సహకారంతోనే అవినీతిని పూర్తిగా నిర్మూలించడం సాధ్యమవుతుందని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.

# పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 90శాతం పూర్తి చేశాం..

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ( మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు..

### మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నివాసంలో మీడియా సమావేశం..

### పాల్గొన్న మాజీ మంత్రులు,ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలు.. హాజరైన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..





**ప్రజావినికిడి,(జడ్చర్ల):**
మాజీ మంత్రి జడ్చెర్లమాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సతీమణి శ్రీ.శే.శ్వేత ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.అనంతరం మాజీ మంత్రి జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ,కేసీఆర్ హయాంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90శాతం పూర్తి అయ్యాయని,మిగతా 10% పనులకు కూడా భూసేకరణ చేశామని.ఆ 10% పనులను పూర్తి చేస్తే కేసీఆర్ కు పేరు వస్తుందని,కేసీఆర్ పేరును ప్రజలు మర్చిపోకుండా గుండెల్లో పెట్టుకుంటారనే దురాలోచనతో రేవంత్ రెడ్డి ఆ ప్రాజెక్టును పడావు పెట్టాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాక్యానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి,లక్ష్మారెడ్డి,శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే విజయుడు,మాజీ ఎమ్మెల్యే మరి జనార్దన్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి రాజేందర్ రెడ్డి,పట్నం నరేందర్ రెడ్డి,రావుల చంద్రశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ రెవెన్యూ అధికారుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు రిపోర్టర్ల అరెస్ట్..

**ప్రజావినికిడి,(నాగోల్):**
ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు నకిలీ రిపోర్టర్లను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు.వీరు V3,విశ్వంబర ఛానల్‌లలో రిపోర్టర్లుగా పనిచేస్తూ, రెవెన్యూ శాఖ అధికారులమని నమ్మబలికుతూ, అనుమతి లేకుండా బోర్లు వేస్తున్న వ్యక్తులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

**అరెస్టయిన నిందితులు:**
రాచకొండ సతీష్ (32), ప్రైవేట్ ఉద్యోగి V3 రిపోర్టర్,గడ్డి అన్నారం, దిల్‌సుఖ్ నగర్
శ్యామకూరి శివ గౌడ్ శివ (36),ప్రైవేట్ ఉద్యోగి,విశ్వంబర ఛానల్,గడ్డి అన్నారం, దిల్‌సుఖ్ నగర్. మూడో నిందితుడు దామెర నాగ ఫణీంద్ర ఫణి పరారీలో ఉన్నాడు.

**స్వాధీనం చేసిన వస్తువులు:**
నిందితుల రెండు మొబైల్ ఫోన్లు



**నేర వివరాలు:**
నిందితులు అనుమతి లేకుండా బోర్లు వేస్తున్న వారిని రెవెన్యూ అధికారులమని చెప్పి 20-30 వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారు.2025 ఏప్రిల్ 19న, ఫతుల్లాగూడ ధనలక్ష్మి కాలనీలో పవన్ అనే వ్యక్తి తన ప్లాట్‌లో బోరు వేయించుకుంటుండగా నిందితులు అతనిని బెదిరించి రూ.20,000/- ఇవ్వాలని డిమాండ్ చేశారు.చివరికి రూ.12,000/- ను గూగుల్ పే ద్వారా శివ అకౌంట్‌కు చెల్లించగా, ఆ మొత్తాన్ని ముగ్గురు పంచుకున్నట్లు పోలీసులు తెలిపారు.తరువాత బాధితుడు ఈ విషయాన్ని ఉప్పల్ తహసీల్దార్ కు తెలియజేయగా,ఆమె ఫిర్యాదు ఆధారంగా నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను పట్టుకున్నారు.

**పోలీసుల హెచ్చరిక:**
ప్రభుత్వ అధికారులమని చెప్పి డబ్బులు డిమాండ్ చేసే మోసగాళ్లకు ప్రోత్సాహం ఇవ్వకూడదు.ఇలాంటి వారు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి..

### షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మున్సిపాలిటీ చెందిన రాం నగర్ కాలని చెందిన శబనా బేగం 1లక్షల 50వేల రూపాయల విలువ గల ఎల్.ఓ.సీని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ,చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వెంటనే స్పందించి తమకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఎల్‌ఓసిని అందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు లబ్ధిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి,అగ్గనూర్ బస్వ%శీ% అందే మోహన్,గుగిళ్ళరవి కుమార్,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత వసతి గృహం (ఎస్సీ-ఏ హాస్టల్) లో దారుణం

### ఉదయం అరటిపండు,రాత్రి వేళలో సంకటి అన్నంద -ఈ వార్డెన్ మాకు వద్దు అంటున్న విద్యార్థులు

### అన్నం పెట్టలేదని ప్రశ్నించిన విద్యార్థులను బెదిరించిన వార్డెన్ -అధికారులు ఎలా స్పందన ఎలా ఉంటుందో చూద్దాం..!





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని ఎస్సీ-ఏ బాయ్స్ హాస్టల్లో సందర్శించిన ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి ఉపాధ్యక్షుడు శ్రీకాంత్.శ్రీకాంత్ విద్యార్థులతో మాట్లాడుతూ,వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది.విద్యార్థులకు ఈ రోజు ఉదయం నుండి భోజనం పెట్టకుండా విద్యార్థులను అలాగే పాఠశాలకు పంపించడం జరిగింది. ఉదయం నుండి సాయంత్రం ఎనిమిది గంటల వరకు విద్యార్థులు ఎటువంటి భోజనాన్ని తీసుకోకుండా రెండు అరటి పండ్లు మాత్రమే తిని పాఠశాలకు వెళ్లిన పరిస్థితి వార్డెన్ ఎస్ఎఫ్ఐ నాయకులు వెళ్లి ప్రశ్నించగా మీకేం సంబంధం మా పిల్లలకు మేము భోజనం పెట్టకపోతే మీకేం అవుతుంది అని పిచ్చి పిచ్చి జవాబులు చెబుతున్నటువంటి పరిస్థితి.ఇప్పటికే ఈ వారం రెండు మూడు సార్లు విద్యార్థులు ఫిర్యాదు చేయగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు వెళ్లి సార్ తో మాట్లాడి మళ్లీ ఇది పునరావృత్తం కాకుండా చూడాలని చెప్పడం జరిగింది.అయినా ఎటువంటి మార్పు లేకుండా విద్యార్థుల పట్ల అదే తీరును ప్రదర్శిస్తున్నటువంటి పరిస్థితి. ప్రభుత్వం ఒకవైపు విద్య వ్యవస్థను పటిష్టంగా చేయాలని ఎంతో కష్టపడుతూ ఉంటే ఇలాంటి వార్డెన్ లు దాన్ని చెడగొట్టే పనిలో పడ్డారని చెప్పవచ్చు..? కొద్దికాలం క్రితమే హాస్టల్లో ఉండే విద్యార్థులకు తగిన సదుపాయాలు లేవని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి నిర్ణయాన్ని తీసుకొని కాస్మోటిక్ అలాగే మెను చార్జెస్ పెంచడం జరిగింది. కానీ ఇలాంటి వాళ్లు ఉండబట్టి ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉంది, దయచేసి అధికారులు ఇప్పటికైనా స్పందించి వీటిపైన కఠిన చర్యలు తీసుకుంటారని కోరుతున్నారు.

**వార్డెన్ సమాధానం..**

విద్యార్థి సంఘాలు జరిగిన విషయాన్ని తెలుసుకొని వార్డెన్ ప్రశ్నించగా అవును జరిగిన విషయం నిజమే కానీ ఉదయం వంట చేసే వారు రాలేదు కనుక పిల్లలకు భోజనం పెట్టలేకపోయాం రెండు అరటి పనులు ఇచ్చాము అయితే ఏమవుతుంది అని పిచ్చి పిచ్చిగా సమాధానం ఇవ్వడం జరిగింది.ఒక పూట అన్నం తినకపోతే ఏమవుతుంది అని పిచ్చిగా మాట్లాడిన వార్డెన్.డిన్నర్ సమయంల పిల్లలు తినడానికి వెళ్తే అన్నం సంకటిలాగా మారిందని పిల్లలు చెప్పగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ ప్రశ్నించగా అన్నంని పక్కన పెట్టి మళ్ళీ కొత్తగా అన్నం వండి పెట్టడానికి ప్రయత్నించారు.

# ఆర్ వి యం హాస్పిటల్ లో సర్వసాధారణ ఖర్చులతో మెరుగైన చికిత్స



**ప్రజావినికిడి,(కరీంనగర్):ప్రతినిధి**ఆర్ వి యం హాస్పిటల్లో సర్వ సాధారణ ఖర్చులతో అరుదైన అరిగిన ( మోకాలు చిప్ప-టీ కే ఆర్ )ఎడమ మోకాలుకు అధునాతన పద్దతిలో మోకాళ్ళు మార్పిడి చేసిన వైద్యులు.వివరాల్లోకి వెళ్తే జనాగిరి మల్లయ్య తండ్రి పర్వతాలు వయస్సు 82.గ్రామం:- శ్రీరాములపేటమండలం :- వీనవంకజిల్లా :- కరీంనగర్.
ఒక పేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన జనాగిరి మల్లయ్యకు మోకాళ్ళు అరిగి పూర్తిగా లెవలేని పరిస్థిల్లో గత కొంతకాలంగా మంచానికి పరిమితమై అతని కుటుంబ సభ్యులు అనోట ఈ నోటా ఆర్.వి యం అపారమైన నిష్ణాతులైన వైద్యులు అందిచే సేవలను తెలుసుకొని
ఆర్.వి యం హాస్పిటల్ కు 20-8-2025 బుధవారం రాగ మల్లయ్య కావాల్సిన అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేసి 5-9-2025 శుక్రవారం రోజున 2 గంటలు శ్రమించిన అపారమైన అనుభవజ్ఞులై ఎముకల డాక్టర్ అవినాష్ వైద్య బృందం అలాగే మత్తు వైద్య నిపుణులు డాక్టర్ వంశీకిరణ్ విజయవంతం చేసినందుకు ఆస్పత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు,బంధువులు అభినందించారని,ఆర్. వి.ఎం ఆస్పత్రి డైరెక్టర్ గోపి కృష్ణ,సీఈఓ దేవరకొండ శ్రీనివాస్ రావు,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, మార్కెటింగ్ మేనేజర్ సామాజిక వేత్త మంచినీళ్ళ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దు

## టీ.జితేందర్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్, డిసిసి ఉపాధ్యక్షులు రంగారెడ్డి జిల్లా

**ముఖ్యంగా కొందుర్గు మండలంలో యూరియాకు సంబంధించిన గందరగోళానికి ప్రధాన కారణం వ్యవసాయ అధికారుల వైఫల్యమే**

**ప్రజావినికిడి,(కొందుర్గు):**
దేశం మొత్తంలో యూరియాకు సంబంధించి రైతుల ఇబ్బందులు పడుతుంటే తెలంగాణ రాష్ట్రంలో రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో మన రాష్ట్రానికి మిగతా రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో యూరియా తీసుకురావడం జరిగింది.అలాగే మన షాద్ నగర్ నియోజకవర్గంలో శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అన్న కృషితో నిత్యం అధికారులతో సంప్రదింపులు చేస్తూ రాష్ట్ర మంత్రివర్యులు దృష్టికి నియోజకవర్గ సమస్యలు తీసుకువెళ్లి పెద్ద మొత్తంలో యూరియా రావడానికి కృషి చేస్తున్నారు.కానీ కొందరు అధికారులు ప్రణాళిక బద్దంగా పంపిణీ చేయలేకపోవడం వలన ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు తెస్తున్నారు.వారికి కావలసినవారికి అడ్డగోలుగా టోకెన్లు జారీ చేస్తూ నిజమైన రైతులకి అన్యాయం చేస్తున్నారని కొంతమంది రైతులు మాకు సమాచారం ఇవ్వడం జరిగింది.కేవలం ఆధార్ కార్డు ప్రకారంగా



యూరియా పంపిణీ చేయడం వల్ల నిజమైన రైతులకు సక్రమంగా యూరియా అందుతుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా ఉంది.ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు అనేది సర్వసాధారణం అలాగే ఆధార్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు వ్యవసాయం చేస్తున్నార లేదా అనేది అధికారులకే తెలియాలి.కానీ వ్యవసాయం చేస్తున్న వారికి యూరియా అందివ్వాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.ఈ మాత్రం అవగాహన లేకుండా ఆధార్ కార్డు ప్రాణానికి ప్రస్తుత పరిస్థితుల్లో ఇవ్వడం కొందుర్గు మండల వ్యవసాయ శాఖ అధికారుల వైఫల్యం.గత ప్రభుత్వ కాలం లో కూడా అప్పటి వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం తో మొక్కజొన్న కొనుగోలుకు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే అప్పుడు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహించి రైతులకు పక్షాన పోరాటం చేసి రైతులకు న్యాయం జరిగేలా చేయడం జరిగింది.రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నా కొంతమంది అధికారులు నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి అపవాదం వస్తుంది.ఈ అంశాన్ని స్థానిక శాసనసభ్యులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వ్యవసాయ ఆధారంతో జీవనం సాగిస్తున్న కొందుర్గు రైతాంగానికి న్యాయం చేయడానికి కృషి చేయడం జరుగుతుంది తెలిపారు.

# దేశానికి దిశా నిర్దేశం చేసిన
# మహనీయులు ముసుగుల్లోనేనా..

**ఆవిష్కరణలు ఎప్పుడో మరి.. -నిర్లక్ష్య ధోరణిపై ప్రజల ఆగ్రహ జ్వాలలు..**
**ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిర్లక్ష్యానికి నిదర్శనం.. ముసుగులే మహనీయుల గుర్తింపా.?**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**సమాజానికి మార్గదర్శకులై,జాతికి జ్ఞాన దీప్తిని అందించిన మహనీయుల విగ్రహాలు గౌరవ ప్రతీకలుగా నిలవాలి. కానీ,షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మహనీయుల విగ్రహాలు నెలల తరబడి ముసుగుల కింద నిలిచిపోవడం స్థానికుల ఆగ్రహానికి కారణమవుతోంది.ప్రతిరోజూ కార్యాలయానికి వచ్చే ప్రజలు, పాదచారులు ఈ దృశ్యాన్ని చూసి ఆవేదన చెందుతున్నారు. దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుల ప్రతిమలను ముసుగులతో కప్పి ఉంచడం అవమానకరమని,ఇది వారి గౌరవాన్ని కించపరిచే చర్య అని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు.

**ముసుగు వెనుక నిర్లక్ష్య తీరుపై సర్వత్ర విమర్శలు**

మహనీయుల విగ్రహాలను ఆవిష్కరణ కోసం ముసుగులతో కప్పి ఉంచారు.కానీ నెలలు గడిచినా ఆవిష్కరణ జరగకపోవడం అధికార యంత్రాంగం నిర్లక్ష్య ధోరణిని బహిర్గతం చేస్తోంది.ఈ ఆలస్యానికి కారణమేమిటి? మహనీయులను సత్కరించాల్సిన సమయంలో ముసుగులతో అవమానించడం



ఎందుకు? అని ప్రజలు ప్రశ్నిస్తూ,అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్నారు.స్థానికులు,యువజన సంఘాలు ఈ విషయంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ,విగ్రహాలపై ముసుగులను వెంటనే తొలగించి,ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. మహనీయులు సమాజానికి ఆదర్శ ప్రాయులు,వారికి ఇచ్చే గౌరవం సకాలంలో,సముచితంగా ఉండాలని కోరుతున్నారు. కాలయాపన కొనసాగితే,ప్రజలే స్వయంగా విగ్రహాలను ఆవిష్కరిస్తామని హెచ్చరిస్తున్నారు.ఈ నిర్లక్ష్యం కొనసాగితే,అధికారులపై ప్రజా ఆగ్రహం మరింత ఉధృతమవుతుందనడంలో సందేహం లేదు.మహనీయులను గౌరవించడం అంటే కేవలం విగ్రహాలను నిర్మించడం మాత్రమే కాదు,వారి స్ఫూర్తిని తరతరాలకు అందించేలా సముచిత గౌరవం అందించడం అని స్థానికులు ఉద్ఘాటిస్తున్నారు.అధికారులు ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని,మహనీయులకు తగిన గౌరవం ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మహనీయుల గౌరవం కాపాడటం మన బాధ్యత,మహనీయుల ముసుగుల పట్ల నిర్లక్ష్యం సరికాదని ప్రజలు అంటున్నారు.

# అభివృద్ధి పనులే మా ఎజెండా..

**మునిసిపాలిటీలోని 24వ,22వ వార్డులలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ**
**భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**
**కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సునీత రెడ్డి,పట్టణ కాంగ్రెస్ నాయకులు కాలనీవాసులు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నియోజకవర్గం అభివృద్ధి ఆయన పంతంగా పట్టి ఒక్కొక్క సమస్యను నెరవేర్చుకుంటూ,పలు అభివృద్ధి పనులను నిరాటంకంగా పూర్తి చేస్తూ,సమస్యలు ఎన్నిటినో పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.అభివృద్ధి పనుల్లో భాగంగా ఈరోజు ఎన్నో రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేస్తూ షాద్ నగర్ పట్టణంలోని 24వ,వార్డులో గల నెహ్రూ విగ్రహం వద్ద సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గతంలో ఇదే వార్డులో అతిపెద్ద సిసి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి గావించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తిరిగి ఇదే వార్డులో మరొక పెద్ద సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం పట్ల పలువురు కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.కాలనీలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు అలాగే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందిస్తున్న సహాయ సహకారాలు గురించి కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం 22వ వార్డు ఇంచార్జ్ తొలిమామిడి అర్జున్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసిన గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీలో 22 వార్డులో నూతన సీసీ రోడ్డు పనులను వార్డు ఇంచార్జ్ తొలిమామిడి అర్జున్ లక్ష్మణ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా పలు వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు.పట్టణ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని,వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు స్థానికులు సహకరించాలన్నారు.అదే విధంగా మున్సిపాలిటీలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వార్డు ఇంచార్జ్ తొలిమామిడి అర్జున్ లక్ష్మణ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ విశ్వం,మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, రాజేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య,నాయకులు అగనూరు బస్వం,చెంది తిరుపతిరెడ్డి,యాదగిరి యాదవ్,దంగు శ్రీనివాస్ యాదవ్, ఇంజమూరి గోపాల్,మసూద్ ఖాన్,ముబారక్ అలీ ఖాన్, రాములు,శ్రీనివాస్,నల్లమోని శ్రీధర్,గోద మాధవులు,కాంగ్రెస్ నాయకులు కాలనీ ప్రముఖులు పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.

# నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక




**ప్రజావినికిడి,(నాగోల్):సెప్టెంబర్9,**




నాగోల్ యూనిట్ తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నాగోల్ కోపరేటివ్ బ్యాంక్ కాలనీ కమ్యూనిటీ హాల్లో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ నాగోల్ యూనిట్ నూతన అధ్యక్షులుగా బీవీ ప్రతాపరెడ్డి,జనరల్ సెక్రెటరీ ఏ.అశోక్ కుమార్ రావు,ఫైనాన్స్ సెక్రటరీ వి.అశోక్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎం.నరసింహారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా వీ.ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఉమెన్ గా కే. శ్రీలేఖ,జాయింట్ సెక్రటరీ గా యూ. జనార్ధన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ జే.లాలయ్య గౌడ్,పబ్లిసిటీ సెక్రటరీ గా ఎన్ మహేశ్వరి దేవి నియమితులయ్యారు. నూతనలో ఎన్నుకోబడిన కమిటీ జనరల్ బాడీ నియమ నిబంధనలో పాటిస్తూ ముందుకు సాగుతామని ప్రమాణం చేశారు. నూతన కమిటీకిష అసోసియేషన్ తరపున అందరు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సమస్యలను పరిష్కరిస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు.

## ప్రజావాణికి వెల్లువెత్తిన దరఖాస్తులు



హైదరాబాద్ **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:**ప్రజాభవన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం ప్రజావాణి కార్యక్రమంలో మంగళవారం 311 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో గృహ సంబంధిత దరఖాస్తులు 85, పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 76 దరఖాస్తులు, రెవెన్యూ శాఖ కు సంబంధించి 50 దరఖాస్తు లు వచ్చాయి. ప్రవాసి ప్రజావాణి లో మూడు వినతి పత్రాలు సమర్పించారు. ఇతర శాఖలకు సంబంధించి 97 దరఖాస్తు లు వచ్చాయని ప్రజావాణి అధికారులు తెలిపారు.

## గచ్చిబౌలిలో 600 గజాల కబ్జా స్థలం స్వాధీనం
## హైడ్రా ఆపరేషన్‌లో పార్క్ స్థలానికి రక్షణ

హైదరాబాద్ **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:**హైడ్రా ఏర్పాటైన నుంచి హైదరాబాద్ లో ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తోంది. కబ్జాకు గురైన కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి రక్షిస్తోంది. గచ్చిబౌలిలో రూ.11 కోట్ల విలువైన 600 గజాల స్థలాన్ని కబ్జాదారుల నుంచి సెప్టెంబర్ 9న కాపాడినట్లు- హైడ్రా ప్రకటించింది. తెలంగాణ సెక్రటేరియట్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ-కి చెందిన 24 ఎకరాల లే అవుట్‌లో పార్కుల కోసం కేటాయించిన స్థలాన్ని అక్రమంగా అమ్మారని హైడ్రాకు ఫిర్యాదు వచ్చింది. ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా ఆక్రమణలను తొలగించి పార్కు స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు- చేసింది. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు- చేసి పార్కు స్థలాలుగా గుర్తించింది. అక్రమంగా అమ్మకాలు, కొనుగోళ్లు జరిపిన వారిపై విచారణ మొదలు పెట్టింది. ఎవరు అమ్మారు, ఎవరు కొనుగోలు చేశారనే దానిపై దానిపై దర్యాప్తు చేస్తోంది. ఇంకా ఎన్ని స్థలాలు అక్రమంగా అమ్మినారో గుర్తించి కేసులు నమోదు చేయనుంది హైడ్రా. ఇటీ-వలే ఆగస్టు 25న జూబ్లీహిల్స్ లో వంద కోట్ల విలువ చేసే భూమిని హైడ్రా కాపాడింది. జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ-కి ప్రజావసరాల కోసం ఉద్దేశించిన భూమి 20 ఏళ్లుగా కబ్జాకు గురైందని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపిన హైడ్రా అక్రమ నిర్మాణాలను తొలగించింది. మొత్తం వంద కోట్ల రూపాయల విలువైన 2 వేల గజాల స్థలాన్ని కాపాడారు హైడ్రా అధికారులు.

---------------

## హవాలా మార్గంలో నైజీరాయాకు డబ్బు
### ఈగిల్ దాడుల్లో 3కోట్ల పైచిలుకు డబ్బు స్వాధీనం



హైదరాబాద్ **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:** పలు రాష్ట్రాల్లో్ర తెలంగాణా ఈగల్ టీం స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. ముంబై, డిల్లీ, రాజస్థాన్, అహ్మదాబాద్, పుణె, హైదరాబాద్, గోవా ప్రాంతాల్లో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి నైజీరియా సహా ఇతర దేశాలకు హవాలా ద్వారా నగదు పంపేందుకు సహాకరిస్తున్న 20మందిని అరెస్ట్ చేసింది. నిందితులు మనీ లాండరింగ్ కు పాల్పడుతూ విదేశాల్లో ఉన్న డ్రగ్ డాన్లకు సహకరిస్తున్నట్లు- తేల్చారు. వీరంతా డ్రగ్స్ విక్రయాల ద్వారా వచ్చిన సొమ్మును నైజీరియా తరలిస్తున్నట్లు- గుర్తించారు. 20 మంది నిందితుల నుంచి ఇప్పటి వరకూ రూ. 3 కోట్ల 84 వేల హవాల డబ్బును స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. హైదరాబాద్ లో డ్రగ్స్ ను అరికట్టడానికి తెలంగాణ ప్రభుత్వం ఈగల్ టీ-ంను ఏర్పాటు- చేసిన సంగతి తెలిసిందే. ఇటీ-వల హైదరాబాద్ కేంద్రంగా ఫార్మా ముసుగులో పలు కంపెనీల్లో పెద్ద ఎత్తున డ్రగ్స్ తయారీ చేస్తున్న ముఠాను పోలీసులు చేధించారు. ఇక్కడ డ్రగ్స్ తయారు చేసి పలు రాష్ట్రాల్రు, దేశాలకు సరఫరా చేస్తున్నట్లు- తేల్చారు.

# గ్రామాల ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలి

## ప్రతిపనీ సర్పంచ్ పర్యవేక్షణలో సాగాలి

హైదరాబాద్, **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:**త్వరలోనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్న ప్రభుత్వం గ్రామాలను బలోపేతం చేసేలా సర్పంచ్ వ్యవస్థను పటిష్టం చేయాల్సి ఉంది. గ్రామాలపై అదేపనిగాపెత్తనం చేయకుండా సాగాలి. కులవృత్తులను,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొదిస్తే తప్ప గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయలేం అని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సి ఉంది. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. పల్లెలో చేపడుతున్న ఏ కార్యక్రమం అయినా, అంతా అధికారుల పర్యవేక్షణలోనే సాగుతోంది. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక



మార్పులకు నాంది పలకాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించాలని ఎప్పటినుంచో కోరుతున్నారు. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. ఇకపోతే గ్రామాల్లో సర్పంచ్‌ల బాధ్యత నామమాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్ల మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించు కోవచ్చని నిపుణులు అంటున్నారు. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థికభారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. ఈక్రమంలో అధికారులు పారిశు ద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవాలని కోరుతున్నారు. ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించ వచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని గతంలోనే సర్పంచులు సైతం అంగీకరించారు. పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామ పంచాయతీల్లో ఇదివరకే డంపింగ్ యార్డుల నిర్మాణ పనులను ఉపాధి కూలీలతో చేపడుతున్నారు. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం

పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు. ఇంతకాలం వంద రోజుల పనులు చేపట్టని కూలీలకు ఏవిధంగా పని చూపించాలనే ఆలోచిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించవచ్చు. అలాగే చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనులతో ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

# తొలి త్రైమాసికంలో రెండంకెల వృద్ధి...

## తదుపరి కార్యాచరణపై సీఎం చంద్రబాబు ఫోకస్

అమరావతి **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:**
సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.
సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు.
పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హెూటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు.పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు.
ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

అధికారులు తెలిపిన వివరాలు...
వ్యవసాయం, అనుబంధ రంగాలు: తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65% వృద్ధి), చేపల పెంపకం-ఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52% వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది (8% వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది.
పరిశ్రమల రంగం: మైనింగ్-క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54% వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93% వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57% వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది.
సేవా రంగం: హెూటళ్లు, రవాణా - పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92% వృద్ధి), రియల్ ఎస్టేట్ - ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70% వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08% వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు

# జగన్ సీమ ద్రోహిగా మిగిలిపోవడం ఖాయం

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



అమరావత్ **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:**మాజీ సీఎం జగన్ రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. రాయలసీమలో జగన్‌కు ఒక్క ఓటు కూడా రాదని వ్యాఖ్యానించారు. రైతుల ముసుగుతో అన్నదాతలను వైకాపా దగా చేస్తోందని విమర్శించారు. యూరియా సంక్షోభం సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. రైతు సమస్యలపై చర్చించే ధైర్యం ఉంటే వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీలో అడుగుపెడితే ఆ పార్టీకి గంట సమయం ఎక్కువ ఇచ్చేందుకు సిద్ధమన్నారు. సంక్షోభాలను అవకాశంగా మలచుకోవడంలో సీఎం చంద్రబాబును మించినవారు లేరని ప్రశంసించారు. కరవు సీమలో కియా కార్లను పరుగెత్తించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. హంద్రీనీవాలో నీళ్లు పారించి సస్యశ్యామలం చేశారన్నారు. రానున్న రోజుల్లో రాయలసీమలో వైకాపా జీరోకి పడిపోనుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల దెబ్బ నుంచి వైకాపా ఇంకా కోలుకోలేదు. సూపర్ 6.. సూపర్ హిట్ సభకు అనంతపురం ఆతిథ్యం ఇవ్వడం సంతోషం. జగన్ అరాచకాలపై ప్రజలకు ఇంకా కోపం పోలేదని సురేంద్రబాబు అన్నారు.

# ఏజెన్సీ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు

## అప్రమత్తంగా ఉండాలని వైద్యులహెచ్చరిక



ఏలూరు **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:** వానాకాలంలో సీజనల్ వ్యాధులు చెలరేగితే ప్రజలకు కష్టాలు మరింతగా పెరుగుతాయి. యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, బౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా జిల్లాలోని మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారని చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటివ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్న మవుతోంది. ఇప్పటికీ జిల్లాలో ఉన్న ప్రాథమిక, ఉప కేంద్రాల్లో సిబ్బంది సంఖ్య పరిమితంగా ఉన్నప్పటికీ వారు కూడా సరిగ్గా విధులకు హాజరు కాక పోవడం వల్ల గిరిజనులకు వైద్యం అందని ద్రాక్షగా మారుతుందన్న అభిప్రాయాలు ఉన్నాయి. సమస్యాత్మక గ్రామాల్లో దోమల నుంచి రక్షణ కోసం దోమతెరలను పంపిణీ చేశామని వైద్యాధికారులు తెలిపారు.

# తెలుగు సాహితీ ద్రష్ట విశ్వనాథ

## కవి సామ్రాట్ జయంతి

విజయవాడ్ **సెప్టెంబర్ 9ప్రజావినికిడి:**
తెలుగుభాషకు నిధిలాంటి వారు విశ్వనాథగారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గురించి తెలియని తెలుగువారు ఉండరు. సెప్టెంబరు 10, 1895లో ఆయన కృష్ణా జిల్లాలో జన్మించారు. ఆయన రచించిన వేయిపడగలు నవల ఎంతో ప్రాచుర్యం పొందింది. దానిని దివంగత ప్రధాని పివి నరసిహారావు హిందీలోకి సహస్ర ఫణ్ పేరుతో అనువందించాక మరింత ప్రాచుర్యం దక్కింది. కవి సామ్రాట్' విశ్వనాథ వారు తన రచనలలో కవిత్వం, నవలలు, నాటకీయ నాటకం, చిన్న కథలు, ప్రసంగాలు ఉన్నాయి. చరిత్ర, తత్వశాస్త్రం, మతం, సామాజిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం, భాషాశాస్త్రం, మనస్తత్వశాస్త్రం, స్పృహ అధ్యయనాలు, జ్ఞాన శాస్త్రం, సౌందర్యం, ఆధ్యాత్మికత వంటి అనేక రకాల విషయాలను కవర్ చేస్తుంది. ఈయన తిరుపతి వెంకట కవులు ద్వయానికి చెందిన ప్రముఖ తెలుగు రచయిత చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి విద్యార్థి. విశ్వనాథ ఆధునిక, శాస్త్రీయ శైలిలో, సంక్లిష్ట రీతుల్లో రాశారు. ఆయన ప్రసిద్ధ రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షం, కిన్నెరసాని పాటలు (మత్స్యకన్య పాటలు),వేయిపడగలు నవల



ఉన్నాయి. అనేక అవార్డులలో, ఆయన 1971లో పద్మభూషణ్ పురస్కారం, తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డును అందుకున్నారు. 20వ శతాబ్దంలోని ఆంధ్ర సాహిత్యంనకు, ప్రత్యేకించి సంప్రదాయ సాహిత్యమునకు పెద్ద దిక్కు. అతను చేపట్టని సాహిత్య ప్రక్రియ లేదు - కావ్యాలు, కవితలు, నవలలు, నాటకలు, పద్యకావ్యాలు, ప్రయోగాలు, విమర్శలు, వ్యాసాలు, కథలు, చరిత్రలు - అతను పాండిత్యము, ప్రతిభలు జగమెరిగినవి. విశ్వనాథ మాట్లాడే వెన్నెముక అని శ్రీశ్రీ అభివర్ణించారు. 'ఆధునికాంధ్ర జగత్తులో విశ్వనాథ ఒక విరాణ్మూర్తి. వచన కవిత్వం వినా అతను చేపట్టని సాహితీ ప్రక్రియ లేదు. పట్టింది బంగారం చేయని పట్టూ లేదు. గేయం వ్రాసినా, పద్యం రచించినా, ముక్తం వ్రాసినా, మహా కావ్యాన్ని రచించినా విశ్వనాథ కృతిలో అతనుదైన ఒక వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుంది. వాక్కులో, వాక్యంలో, శబ్దంలో, సమాసంలో, భావంలో, భావనలో, దర్శనంలో, విమర్శనంలో, భాషణంలో, భూషణంలో ఒక వైలక్షణ్యం వెల్లివిరుస్తుందని ఆచార్య జివి సుబ్రమణ్యం అనేవారు.తెలుగుతనమన్నా, తెలుగు భాష అన్నా విశ్వనాథకు ప్రత్యేక అభిమానం. ఆంధ్ర పౌరుషం, ఆంధప్రశస్తి అతను మొదటి రచనలలోనివి. విశ్వనాథ రచనలలో అతని పాండిత్యమే కాక, రచనాశిల్పం, పాత్ర చిత్రణ, చారిత్రక అవగాహన అద్భుతంగా కనిపిస్తుంటాయి. తన రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షంనకు జ్ఞానపీఠ అవార్డు లభించినది. ఇది తనకు వ్యక్తిగతంగా ఎంతో తృప్తినిచ్చిందని చెప్పారు. తమిళనాడులోని మదురై ప్రాంతం నేపథ్యంలో వచ్చిన నవల 'ఏకవీర'ను పుట్టపర్తి నారాయణాచార్యులు మళయాళంలోనికి, అంబటిపూటి హనుమయ్య తమిళంలోనికి అనువదించారు. ఏకవీర సినిమా కూడా వచ్చింది.

# బెంగళూరు బుల్స్ ఘన విజయం!

● రెండో విజయాన్ని నమోదు చేసిన బుల్స్




ప్రో కబడ్డీ ప్రీమియర్ లీగ్(పీకేఎల్) సీజన్ 12లో బెంగళూరు బుల్స్ రెండో విజయాన్ని నమోదు చేసింది. సోమవారం వైజాగ్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్ 40-33 తేడాతో హర్యానా స్టీలర్స్‌ను ఓడించింది. బెంగళూరు తరఫున ఆల్‌రౌండర్ అలిరేజా 12 పాయింట్స్‌తో సత్తా చాటగా.. కెప్టెన్ యోగేష్(6), డిఫెండర్ దీపక్ శంకర్, రైడర్ ఆశిష్ మాలిక్(5) కీలక పాయింట్లతో రాణించారు. హర్యానా స్టీలర్స్‌లో మయాంక్ సైనీ(6), శివమ్ పడేలా(7) రాణించినా ఫలితం లేకపోయింది. మ్యాచ్ ఆరంభం నుంచే బెంగళూరు బుల్స్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. తొలి ఐదు నిమిషాల్లో హర్యానా స్టీలర్స్‌ను ఆలౌట్ చేసింది. ఆ తర్వాత హర్యానా పుంజుకొని బెంగళూరును ఆలౌట్ చేసింది. కానీ ఆధిక్యాన్ని అందుకున్న బెంగళూరు బుల్స్ ఫస్టాఫ్ ముగిసే సమయానికి 21-18తో మూడు పాయింట్స్ ఆధిక్యంలో నిలిచింది. హర్యానా స్టార్ రైడర్ నవీన్ కుమార్ గాయంతో తప్పుకోవడం ఆ జట్టు కొంపముంచింది. సెకండాఫ్‌లోనూ ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. అయితే హర్యానాను ఒకసారి ఆలౌట్ చేసిన బెంగళూరు ఆధిక్యం సాధించి విజయాన్ని సొంతం చేసుకుంది.

# కేకేఆర్‌లో నాకు గౌరవం దక్కలేదు

**అందుకే కేకేఆర్ నుండి బయటకు వచ్చా**

**శ్రేయాస్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు**

ఐపీఎల్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు టైటిల్ అందించిన శ్రేయాస్ అయ్యర్ ఆ వెంటనే జట్టును వీడాడు. అసలు కేకేఆర్ నుంచి ఎందుకు బయటకు వచ్చాడని అప్పట్లో తెగ రూమర్స్ వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వాటన్నింటికి క్లారిటీ ఇచ్చాడు. పంజాబ్ కింగ్స్‌లో తనకు లభించిన గౌరవం కేకేఆర్‌లో లేదని తెలిపాడు. పంజాబ్ జట్టులో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోగలిగానని, కేకేఆర్‌లో మాత్రం చర్చల్లో భాగస్వామినే కానీ పూర్తి స్వేచ్ఛ లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.ఐపీఎల్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా పేరు తెచ్చుకున్న శ్రేయాస్ అయ్యర్.. కోల్‌కతా నైట్ రైడర్స్‌కి ట్రోఫీ అందించి బయటకొచ్చాడు. కేకేఆర్ ఫ్రాంఛైజీనే అయ్యర్‌ని వదిలేసిందని కొందరు అంటుంటే.. తానే బయటకు వచ్చానని శ్రేయాస్ అయ్యర్ అంటున్నాడు. పంజాబ్ కింగ్స్‌లో దక్కిన గౌరవం.. కేకేఆర్‌లో లేదంటూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు చేర్చి వెంట్రుకవాసిలో టైటిల్‌ను కోల్పోయిన శ్రేయాస్ అయ్యర్ .. కేకేఆర్‌లో తాను పూర్తిగా ఇమడలేక పోయానని ఎమోషనల్ అయ్యారు. చర్చల్లో భాగంగా మాత్రమే ఉన్నానని, కానీ పూర్తి స్థాయి స్వేచ్ఛ దక్కలేదని చెప్పాడు. అయితే, పంజాబ్ కింగ్స్ మేనేజ్‌మెంట్, కోచ్‌లు మాత్రం తన మాట వినాలనే తపన చూపారని.. అందుకే కెప్టెన్సీలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నానంటూ వెల్లడించాడు. నేను కెప్టెన్‌గా, ఆటగాడిగా జట్టుకు చాలా ఇస్తాను. నాకు గౌరవం దక్కితేనే అన్నీ సాధ్యమవుతాయి. పంజాబ్ కింగ్స్‌లో అదే జరిగింది. అక్కడ కోచ్‌లు, మేనేజ్‌మెంట్, ఆటగాళ్లు.. అందరూ నాకు అండగా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన ఉత్సాహంతో జట్టులో చేరినప్పుడు వాళ్లంతా నా మాట వినాలనే తపన చూయించారు. ఆ కారణంతోనే మైదానంలో,




బయటా నేను స్పష్టమైన నిర్ణయాలు తీసుకోగలిగాను. మేనేజ్‌మెంట్, కోచ్‌లతో జరిగే ప్రతి మీటింగ్‌లో పాల్గొని వ్యూహాత్మకంగా సహకరించడం నాకు చాలా ఇష్టం" అని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు.ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ నుంచి శ్రేయాస్ అయ్యర్ బయటకు రావడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే, తాను తీసుకున్న నిర్ణయం వెనుక తెలియని బాధ ఉందని శ్రేయాస్ మాటల్లోనే తెలిసింది. కేకేఆర్‌లో కెప్టెన్‌గా వ్యవహరించినప్పటికీ, పంజాబ్‌లోలా పూర్తి స్వేచ్ఛతో వ్యవహరించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. కేకేఆర్‌లో నేను చర్చల్లో భాగమే అయినా.. పూర్తిగా ఇమడలేక పోయాను. కానీ ఇప్పుడు ఉన్న స్థాయికి రావడానికి మాత్రం చాలా కష్టపడ్డాను అని శ్రేయాస్ అయ్యర్ వెల్లడించాడు. ఐపీఎల్, దేశవాళీ, వన్డే క్రికెట్‌లో రాణించిన శ్రేయాస్ అయ్యర్‌ను బీసీసీఐ పూర్తి స్థాయిలో గుర్తించకపోవడం బాధాకరం. ఐపీఎల్ తర్వాత ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో ఛాన్స్ ఇవ్వని బీసీసీఐ, ఆసియా కప్ 2025 స్క్వాడ్‌లో కూడా మొండిచేయి చూయించింది. శ్రేయాస్‌ను కావాలనే పక్కనబెడుతున్నారన్న విమర్శలు ఎక్కువవ్వడంతో.. ఆస్ట్రేలియా ఏతో జరిగే అనధికారిక నాలుగు రోజుల టెస్టు సిరీస్‌లో భారత్ ఏ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక చేశారు.



# ఆసియా కప్ రికార్డుల్లో పాకిస్థాన్ టాప్

ఆసియా కప్ చరిత్రలో భారత్, శ్రీలంక ఆధిపత్యం ఎప్పుడూ కొనసాగుతూనే ఉంది. భారత్ ఎనిమిది సార్లు, శ్రీలంక ఆరు సార్లు ఈ టైటిల్‌ను గెలుచుకున్నాయి. ఇప్పటివరకు ఈ టోర్నమెంట్ 16 సార్లు జరిగింది, ఇందులో టీ20 ఫార్మాట్‌ను రెండుసార్లు ఉపయోగించారు. ఇప్పుడు 2025 ఎడిషన్ మూడోసారి టీ20 ఫార్మాట్‌లో జరగబోతోంది. టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్‌లో అతిపెద్ద విజయం రికార్డు పాకిస్తాన్ పేరిట ఉంది. 2022లో పాకిస్తాన్, హాంకాంగ్‌ను 155 పరుగుల తేడాతో ఓడించింది. ఈ జాబితాలో భారత్ రెండో స్థానంలో ఉంది. అదే ఏడాది అఫ్గానిస్థాన్‌ను భారత్ 101 పరుగుల తేడాతో ఓడించింది. టీ20 ఏషియా కప్‌లో 100 పరుగుల కన్నా ఎక్కువ తేడాతో గెలిచిన మ్యాచ్‌లు ఈ రెండే.వన్డే ఫార్మాట్‌లో అతిపెద్ద విజయం రికార్డు భారత్ పేరిట ఉంది. 2008లో భారత్, హాంకాంగ్‌ను 256 పరుగుల తేడాతో ఓడించింది. వన్డే ఏషియా కప్ చరిత్రలో 250o పరుగుల తేడాతో గెలిచిన ఏకైక మ్యాచ్ ఇదే.ఆసియా కప్ చరిత్రలో భారత్, పాకిస్తాన్ జట్లు ఇప్పటివరకు 19 సార్లు తలపడ్డాయి. ఇందులో భారత్ 10 మ్యాచ్‌లలో గెలవగా, పాకిస్తాన్ 6 మ్యాచ్‌లలో గెలిచింది. మిగతా మ్యాచ్‌లు ఫలితం లేకుండా ముగిశాయి. ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్‌ను అభిమానులు అత్యంత ఉత్కంఠగా చూస్తారు.టాప్ 5 టీ20 ఆసియా కప్ విజయాలు:పాకిస్తాన్ వర్సెస్ హాంకాంగ్: పాకిస్తాన్ 155 పరుగుల తేడాతో గెలుపు (2022)భారత్ వర్సెస్ అఫ్గానిస్థాన్: భారత్ 101 పరుగుల తేడాతో గెలుపు (2022)యూఏఈ వర్సెస్ ఒమన్: యూఏఈ 71 పరుగుల తేడాతో గెలుపు (2016)అఫ్గానిస్థాన్ వర్సెస్ హాంకాంగ్: అఫ్గానిస్థాన్ 66 పరుగుల తేడాతో గెలుపు (2016)బంగ్లాదేశ్ వర్సెస్ యూఏఈ: బంగ్లాదేశ్ 51 పరుగుల తేడాతో గెలుపు (2016)ఇతర ముఖ్యమైన విజయాలు:భారత్ వర్సెస్ బంగ్లాదేశ్: భారత్ 45 పరుగుల తేడాతో గెలుపు.భారత్ వర్సెస్ హాంకాంగ్: భారత్ 40 పరుగుల తేడాతో గెలుపు.బంగ్లాదేశ్ వర్సెస్ శ్రీలంక: బంగ్లాదేశ్ 23 పరుగుల తేడాతో గెలుపు.శ్రీలంక వర్సెస్ పాకిస్తాన్: శ్రీలంక 23 పరుగుల తేడాతో గెలుపు.యూఏఈ వర్సెస్ అఫ్గానిస్థాన్: యూఏఈ 16 పరుగుల తేడాతో గెలుపు.

# ఒక స్పిన్నర్, ముగ్గురు పేసర్లతో బరిలోకి టీమిండియా

**గంభీర్ వ్యూహాలతో జట్టు కూర్పులో మార్పులు**

**తుది జట్టులో జితేశ్ శర్మకు అవకాశం దక్కేనా**

**కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశే..!**

**ఆసియా కప్ పై టీమిండియా తీవ్ర కసరత్తు**

ఆసియా కప్‌లో కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశ ఎదురుకానుంది. యూఏఈతో జరిగే మ్యాచ్‌లో భారత్ ఒక స్పిన్నర్, ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. వరుణ్ చక్రవర్తి స్పిన్ బాధ్యతలు చేపట్టనుండగా, ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, శివమ్ దుబే కూడా జట్టులో స్థానం సంపాదించారు. సంజూ శాంసన్‌ను కాదని జితేశ్ శర్మకు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాలతో జట్టు కూర్పులో మార్పులు చోటుచేసుకుంటున్నాయి.టీమిండియా మిస్టీరియస్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కి మళ్లీ మొండిచేయే దక్కనుంది. ఆసియా కప్ టీమిండియా ఆరంభ మ్యాచ్‌లో ఊహించని మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో న్యూజిలాండ్‌లో ఆడిన తర్వాత మళ్లీ ఇప్పటి వరకు కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఆడిందే లేదు. అయితే, దుబాయ్ వేదికగా జరిగే ఆసియా కప్‌లో అయినా తన సత్తా చూపాలని కుల్దీప్ భావించినా.. ఇక్కడా నిరాశే మిగిలేట్టు ఉంది. యూఏఈతో జరిగే మ్యాచ్‌లో భారత్ కేవలం ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్, ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగాలని అనుకుంటోంది. ఆసియా కప్ 2025లో భాగంగా భారత్ – యూఏఈ మధ్య జరిగే మ్యాచ్‌లో టీమిండియా స్పిన్ అటాక్‌లో వరుణ్ చక్రవర్తి ఒక్కడే ఉంటాడని తెలుస్తోంది. వరుణ్‌తో పాటు ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ కూడా బౌలింగ్ చేయనున్నాడు. ఇంకా అవసరమైతే అభిషేక్ శర్మ సేవలు కూడా ఉపయోగించుకుంటామని బీసీసీఐ గతంలోనే చెప్పింది. టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కూడా కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ 11లో ఉండడు అనే చెబుతున్నాడు. "అతను చాలా ప్రొఫెషనల్ అథ్లెట్. ఇంగ్లండ్ టూర్‌లో మ్యాచ్‌లు ఆడకపోయినా నిరంతరం కష్టపడ్డాడు. అతను తన శిక్షణలో దృష్టి పెట్టి, లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తున్నాడు. ఇప్పుడు మన చేతిలో ఉన్నది ట్రైనింగ్ సమయంలో గడిపే ప్రతి ఓవర్‌కి అర్థవంతమైన ఉద్దేశం ఇవ్వడం మాత్రమే" అని మోర్కెల్ అన్నాడు.టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జట్టులో ఆల్‌రౌండర్లదే హవాగా మారింది. స్పిన్ ఆల్‌రౌండర్, పేస్ ఆల్‌రౌండర్లనే ప్లేయింగ్ 11లో ఎంపిక చేస్తున్నారు. కేవలం టీ20లే కాకుండా ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా గంభీర్ ఇదే వ్యూహాన్ని అమలు చేసి వాషింగ్టన్ సుందర్‌కి ఛాన్స్ ఇచ్చాడు. ఆసియా కప్‌లో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌తో పాటు శివమ్ దుబేని మూడో ఆల్‌రౌండర్‌గా ఫిట్ చేస్తున్నారు. రవీంద్ర జడేజా టీ20ల నుంచి రిటైర్డ్ అయిన తర్వాత ఆ స్థానాన్ని దుబేతో ఫిల్ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. యూఏఈపై జరగనున్న తొలి మ్యాచ్‌లో సంజూ శాంసన్‌ను పక్కనబెట్టి యువ ఆటగాడు జితేశ్‌ని బరిలోకి దింపాలని టీమిండియా చూస్తోంది. నెట్ సెషన్‌లో కనిపించిన దాని ప్రకారం జితేశ్‌తో ఎక్కువ కీపింగ్ ప్రాక్టీస్ చేయించారు. సంజూ ఓపెనర్ స్థానాన్ని శుభమన్ గిల్‌తో భర్తీ చేసి జితేశ్‌ను నెంబర్ 7లో ఆడించాలని గౌతమ్ గంభీర్ చూస్తున్నట్లు అర్థమవుతోంది. బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ మెయిన్ సీమర్లుగా రానున్నారు. మూడో పేసర్‌గా హర్షిత్ రాణా ఎంపికపై ప్రస్తుతానికి ఎలాంటి క్లారిటీ లేదు. మొదటి మ్యాచ్ నుంచే రాణాని ఎంపిక చేయడం ఎందుకనే ఆలోచనలో బీసీసీఐ ఉంది. మొత్తం మీద ముగ్గురు సీమర్లు, ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్‌తో టీమిండియా రేపు యూఏఈపై బరిలోకి దిగనుంది. **టీమిండియా జట్టు అంచనా** అభిషేక్ శర్మ, శుభమన్ గిల్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శివమ్ దుబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్.




# మేము కేవలం క్రీడాకారులం

**సంఘటనపై ఎలా స్పందించాలో తెలియలేదు**

**ఆటగాళ్లందరినీ తీవ్ర షాక్‌కు గురి చేసింది**

**అప్పుడు ఏం జరిగిందో కూడా మాకు అర్థం కాలేదు**

**బెంగళూరు విషాదంపై దినేష్ కార్తీక్ స్పందన**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ 2025 టైటిల్ గెలిచిన తర్వాత బెంగళూరులో అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాల సందర్భంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల జూన్ 4, 2025న జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. లోపల ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా, వెలుపల అభిమానులు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆర్సీబీ ఫ్రాంఛైజీ, ఆటగాళ్లు స్పందించకపోవడంపై కూడా చాలామంది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై చాలా నెలల పాటు మౌనంగా ఉన్న ఆర్సీబీ బ్యాటింగ్ కోచ్ దినేష్ కార్తీక్, ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్‌లో మొదటిసారి మాట్లాడారు. ఆ రోజు జరిగిన సంఘటనను ఆయన గుర్తు చేసుకుంటూ.. ఆ విషాదం తమ ఆటగాళ్లందరినీ తీవ్ర షాక్‌కు గురి చేసిందని చెప్పారు. ఆటగాళ్లు ఏం మాట్లాడాలో, ఎలా స్పందించాలో తెలియని స్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. "మేము బెంగళూరులో ఉన్నాము. మేము ఒక ఈవెంట్‌కు వెళ్లమని చెప్పారు. కానీ మేము అక్కడికి వెళ్ళినప్పుడు మమ్మల్ని వెనక్కి పంపించారు. అప్పుడు ఏం జరిగిందో కూడా మాకు అర్థం కాలేదు. మేము కేవలం క్రీడాకారులం. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ఎలా స్పందించాలో తెలియదు. ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పినప్పుడు, దానిని ఎలా మార్చగలం. అది మారి ఉంటే బాగుండు అని కోరుకుంటున్నాను" అని దినేష్ కార్తీక్ చెప్పారు. ఆ విషాదం తర్వాత ఆటగాళ్లంతా మౌనంగా ఉండిపోయారని కార్తీక్ తెలిపారు. "ఆర్సీబీకి అంత పెద్ద అభిమానుల బలం ఉంది. కానీ, ఆ సంఘటన మా సంబరాలన్నింటినీ నాశనం చేసింది. నేను చూసిన వాటిలో అది అత్యంత బాధాకరమైన విషయాలలో ఒకటి. ఆ తల్లిదండ్రులు, కుటుంబాలు ఎలాంటి బాధను అనుభవిస్తున్నారో నేను ఊహించలేను. వారికి ఏదో ఒక విధంగా సహాయం చేయగలమని నేను ఆశిస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ దుర్ఘటన జరిగిన దాదాపు మూడు నెలల తర్వాత ఆగస్టు 28న ఆర్సీబీ దీనిపై స్పందించింది. బాధితుల కుటుంబాలను ఆదుకోవడానికి ఒక కార్యక్రమాన్ని ప్రకటించింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నిరోధించడానికి ఆర్సీబీ కేర్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆ సోషల్ మీడియా పోస్ట్‌లోనే దినేష్ కార్తీక్ మొదటిసారిగా స్పందించి, బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. "జూన్ 4న తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలందరికీ నా హృదయపూర్వక సానుభూతి. మీరు పడిన బాధను నేను ఊహించలేను. ఈ క్లిష్ట సమయంలో మీకు శక్తి ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.ఆర్సీబీ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా, అభిమానుల భద్రత కోసం ఒక మానిఫెస్టోను ప్రకటించింది: 1. ఆర్థిక సహాయానికి మించిన మద్దతు: బాధిత కుటుంబాలకు వేగంగా, పారదర్శకంగా సహాయం అందిస్తుంది. 2. సురక్షితమైన వాతావరణం కల్పించడం: స్టేడియం అధికారులు, క్రీడా సంస్థలు, లీగ్ భాగస్వాములతో కలిసి గ్రూప్ నిర్వహణ ప్రోటోకాల్‌లను రూపొందిస్తుంది. 3. కమ్యూనిటీలకు అవకాశాలు కల్పించడం: గ్రామీణ కర్ణాటకలోని సిద్ధి కమ్యూనిటీతో ప్రారంభమైన సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుంది. 4. స్వతంత్ర పరిశోధన, సేఫ్టీ పై పెట్టుబడి: ఫ్యాన్-సేఫ్టీ ఆడిట్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, మైదానంలో పనిచేసే సిబ్బందికి గ్రూప్ మెయింటెనెన్స్, అత్యవసర ప్రతిస్పందనపై ప్రత్యేడాది ట్రైనింగ్ ఇస్తుంది. 5. అభిమానుల జ్ఞాపకాలను శాశ్వతం చేయడం: బెంగళూరులో ఆర్సీబీ అత్యంత గొప్ప అభిమానుల పేర్లు, కథలు, స్ఫూర్తిని గౌరవించడానికి ఒక ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేస్తుంది. 6. క్రీడల ద్వారా భవిష్యత్తును నిర్మించడం: జట్టుపై విశ్వాసం కేవలం స్టాండ్స్‌కే పరిమితం కాకుండా, స్టేడియంలో ఉద్యోగాలు కల్పించడం, స్థానిక ప్రతిభను పోషించడం, భవిష్యత్ క్రీడా నిపుణులకు మద్దతు ఇస్తుంది. ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పినప్పుడు, దానిని ఎలా మార్చగలం. అది మారి ఉంటే బాగుండు అని కోరుకుంటున్నానని అన్నారు.



# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్

## కల్నల్ సంతోష్ బాబుపాత్రలో కండలవీరుడు




బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వార్ డ్రామా 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' . ఈ సినిమాకు అపూర్వ లాఖియా దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బ్యూటీ- చిత్రాంగద సింగ్ కథానాయికగా నటించబోతుంది. సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం ఇది. భారతదేశం-చైనా సరిహద్దులో 2020లో జరిగిన గల్వాన్ లోయ సంఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కబోతుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభించినట్లు- సల్మాన్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఇక ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ తెలంగాణకు చెందిన వీర సైనికుడు, గల్వాన్ వీరుడు కల్నల్ సంతోష్ బాబు పాత్రలో నటించబోతున్నట్లు- సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఎఐ సాయంతోల అశ్లీల కంటెంట్

## హైకోర్టును ఆశ్రయించిన నటి ఐశ్వర్యారాయ్

బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. తన అనుమతి లేకుండా తన ఫోటోలతో పాటు- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించబడుతున్న అశ్లీల చిత్రాలను అడ్డుకోవాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- ఐశ్వర్య పేర్కొంది. అయితే ఈ కేసు నేడు విచారణకు రాగా.. ఐశ్వర్య తరపున వాదించిన సీనియర్ అడ్వకేట్ సందీప్ సేథీ మాట్లాడుతూ.. ఐశ్వర్య రాయ్ చిత్రాలు కానీ, రూపం కానీ ఉపయోగించుకునే హక్కు ఎవరికీ లేదు. ఒక వ్యక్తి ఆమె పేరు ముఖాన్ని ఉపయోగించి ఆఒ ద్వారా డబ్బు సంపాదిస్తున్నాడు అని సేథీ వాదించారు. ఆమె పేరు రూపం ఎవరిదో లైంగిక కోరికలు తీర్చడానికి ఉపయోగించబడుతోంది. ఇది చాలా దురదృష్టకరం అని ఆయన కోర్డు ముందు పేర్కొన్నారు. అయితే ఐశ్వర్య పిటిషన్‌ని విచారించిన జస్టిస్ తేజస్ కరియా దీనిపై ప్రతివాదులకు వ్యతిరేకంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 7న జాయింట్ రిజిస్ట్రార్ ముందుకి.. ఆ తర్వాత జనవరి 15, 2026న కోర్టు ముందుకి వాయిదా వేసినట్లు- హైకోర్టు తెలిపింది.




# హైదరాబాద్, విజయవాడల్లో ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్స్

## హైదరాబాద్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా చిరు ?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'ఓజీ' సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ, అభిమానుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా, సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈ నెల 19న విజయవాడ, 21న హైదరాబాద్ లో రెండు భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్లు- నిర్వహించనున్నట్టు- సమాచారం. హైదరాబాద్ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశముందని సినీ వర్గాల్లో బలమైన చర్చ సాగుతోంది. తమ్ముడు పవన్ కళ్యాణ్ సినిమాకు అన్నయ్య చిరంజీవి వస్తే, అది మెగా ఫ్యాన్స్‌కి డబుల్ సెలబ్రేషన్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. చిరు-పవన్ కలిసి చాలా కాలం తరువాత ఒకే వేదికపై కనిపించనుండడం ఈ ఈవెంట్‌కు మరింత ప్రత్యేకతను తెస్తుంది. 'ఓజీ' పై అంచనాలు నేడు దేశీయ మార్కెట్‌లో మాత్రమే కాదు, విదేశాల్లో కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. నార్త్ అమెరికాలో ఇప్పటికే లక్షలాది టికెట్లు అడ్వాన్స్ బుకింగ్‌లో అమ్ముడవుతున్నాయి. అక్కడి డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఈ ఫిల్మ్ పెద్ద హిట్టు- అని ముందే ఊహిస్తున్నాయి. టీజర్, గ్లింప్స్, సాంగ్స్‌కు భారీ రెస్పాన్స్ రావడం వలన ఈ క్రేజ్ మరింత పెరిగింది. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నట్టు- సమాచారం. అంతేకాదు, డ్యూయెల్ పాత్ర పోషించినట్టు- ఇండస్ట్రీ టాక్. ఈ చిత్రం ద్వారా పవన్ తన ఫ్యాన్స్‌కి మళ్లీ మాస్ ట్రీ-ట్ ఇవ్వాలని ఫిక్స్ అయిపోయాడు. ఇటీ-వల హరిహర వీరమల్లుతో నిరాశలో ఉన్న అభిమానులు, క్షఫ ద్వారా ఊపిరి పీల్చుకోవాలని భావిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా చేస్తున్నాయి . ఓజీ బ్యాగ్రౌండ్ స్కోర్ మరో లెవెల్‌లో ఉండబోతుందని టాక్. ఈ సినిమా కోసం థమన్ బాగానే హార్డ్ వర్క్ చేస్తున్నాడట.

--------------



# క్రిష్-4కు రెడీ : హృతిక్



బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన చిత్రాల్లో 'క్రిష్' విశేష ఆదరణను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి కొనసాగింపుగా 'క్రిష్ 3' తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఈ ఫ్రాంచైజీలోనే 'క్రిష్ 4' రానుంది. దీనికి హృతిక్ రోషన్ దర్శకత్వం వహించనున్నారు. అయితే భారీ బడ్జెట్ కారణంగా దీని షూటింగ్‌ను ప్రారంభించలేకపోతున్నట్లు- హృతిక్ తండ్రి రాకేశ్ రోషన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. తాజాగా దీనిపై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. బడ్జెట్‌పై అవగాహన వచ్చిందన్నారు. తాము ఎంత ప్రయత్నించినా ఈ సినిమాకు బడ్జెట్ సమకూరడం లేదని అందుకే ఇది ఆలస్యమవుతోందని గతంలో రాకేశ్ తెలిపారు. నాలుగో భాగాన్ని మరింత గ్రాండ్‌గా తీయాలని ఒకవేళ బడ్జెట్ తగ్గించాలని చూస్తే.. ఈ చిత్రం ఓ సాధారణ కథలా అయిపోతుందని చెప్పారు. తాజాగా దీనిపై ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'స్క్రిప్ట్ రాయడానికి పెద్దగా సమయం పట్టదు. కానీ, బడ్జెట్ విషయంలో ఒత్తిడి వల్లే ఇన్ని రోజులు ముందుకువెళ్లలేకపోయాం. ఇప్పుడు ఈ సినిమాకు ఎంత బడ్జెట్ అవుతుంది అనే దానిపై మాకు అవగాహన వచ్చింది. ప్రస్తుతం దీని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రీ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం ప-÷-టటొ-చ్చు. వచ్చే ఏడాదిలో చిత్రీకరణను ప్రారంభిస్తాం. 2027లో దీన్ని మీ ముందుకు తీసుకురావాలని భావిస్తున్నామని తెలిపారు. 'క్రిష్' సిరీస్ చిత్రాలకు దర్శకత్వం వహించిన రాకేశ్ రోషన్ నాలుగో భాగానికి కూడా తెరకెక్కించనున్నారని గతంలో వార్తలు వచ్చాయి. వాటికి చెక్ పెడుతూ తన కుమారుడు హృతిక్ రోషన్ దర్శకత్వంలో 'క్రిష్ 4' వస్తుందని తెలిపారు. ఇక ఈ సిరీస్ చిత్రాలు వరుసగా 2003, 2006, 2013 సంవత్సరాల్లో విడుదలైన విషయం తెలిసిందే.

# లిటిల్ హార్ట్స్ హీరో

# కొత్త ఛాలెంజ్

ఈ రోజుల్లో ఏదైనా సినిమా హిట్ అవ్వాలంటే దానికి కథ ముఖ్యం. కథ, అందులోని కంటెంట్ ఆడియన్స్ ను రీచ్ అయినప్పుడే సినిమాలు ఆడుతున్నాయి. లేదంటే ఎంత పెద్ద స్టార్ సినిమాలైనా సరే ఫ్లాపులు, డిజాస్టర్లుగా మిగులుతున్నాయి. కథ ఉంటే పోటీలో పెద్ద సినిమాలున్నా సరే వాటికి ఆడియన్స్ బ్రహ్మరథం పడుతున్నారు. రీసెంట్ గా అలాంటి ఓ చిన్న సినిమా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతోంది. ఘాటీ, మదరాసిలను దాటి సక్సెస్ అదే లిటిల్ హార్ట్స్. సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకొచ్చిన లిటిల్ హార్ట్స్ సినిమాకు మొదటి నుంచి మంచి రెస్పాన్సే వస్తోంది. అదే రోజున లిటిల్ హార్ట్స్ తో పాటూ అనుష్క ఘాటీ, శివ కార్తికేయన్ మదరాసి సినిమాలు రిలీజైనా కేవలం ఈ ఒక్క సినిమాకే ఆడియన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ సినిమాను కేవలం ఆడియన్స్ మాత్రమే కాకుండా సెలబ్రిటీలు కూడా చూసి చిత్ర యూనిట్ ను అభినందిస్తున్నారు. లిటిల్ హార్ట్స్ పై నాని ప్రశంసలు అందులో భాగంగానే టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని కూడా లిటిల్ హార్ట్స్ సినిమాపై ప్రశంసలు కురిపించారు. లిటిల్ హార్ట్స్.. ఎంతో హాయిగా, సరదాగా ఉండే మూవీ.. చాలా కాలం తర్వాత హార్ట్‌ఫుల్ గా నవ్వుకున్నా. అఖిల్, మధు,కాత్యాయని (స్పెల్లింగ్ గురించి నాకు సరిగ్గా తెలీదు), మీరంతా నా రోజును వండర్‌ఫుల్ గా మార్చారు. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నానని చెప్పను కానీ ప్రస్తుతానికైతే థాంక్యూ అంటూ పోస్ట్ చేశారు నాని. నా వర్క్ గురించి తెలిశాకే కలుద్దామనుకున్నా లిటిల్ హార్ట్స్ గురించి నాని రివ్యూ చూసి ఎగ్జైట్ అయిపోయారు మౌళి. దానిక్కారణం నాని అంటే మౌళికి చాలా ఇష్టం. ఈ విషయాన్ని అతను రీసెంట్ గా ఓ ఈవెంట్ లో కూడా చెప్పారు. తను నటించిన సినిమా బావుందని ఏకంగా ఫేవరెట్ హీరోనే చెప్పేసరికి మౌళి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాని పోస్ట్ కు మౌళి రిప్లై ఇస్తూ, చాలా థాంక్స్ నాని అన్నా, నీకు తెలియకపోవచ్చు కానీ పిల్ల జమీందార్ నుంచి నేను మీకు చాలా పెద్ద ఫ్యాన్‌ను. ఈ సినిమా కంటే ముందే మిమ్మల్ని కలుద్దామనుకున్నా కానీ నేనొక ఫ్యాన్ లా కాకుండా నా వర్క్ మీకు తెలిశాకే కలుద్దామని ఫిక్స్ అయి, దాని కోసం కష్టపడ్డా, ఈ రోజు కొట్టా. మౌళి ఎప్పటికీ నాని డై హార్డ్ ఫ్యానే. ఇవాళ కొత్త ఛాలెంజ్ పెట్టుకున్నా. ఏదొక రోజు నీ గోడలో ఇటుక అవుతా పక్కా అంటూ రాసుకురాగా, ప్రస్తుతం మౌళి చేసిన ఆ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతుంది. మౌళి కోరిక తీరేనా? అయితే మౌళి నీ గోడలో ఇటుక అవుతా అనే మాట వాడటానికి ఓ రీజనుంది. నాని గతంలో తన ప్రీ రిలీజ్ ఈవెంట్స్ ఒకదానిలో తాను ఓ స్ట్రాంగ్ గోడను నిర్మిస్తున్నానని, అందులో ప్రతీ ఇటుకా ఓ పెద్ద డైరెక్టర్ అని పేర్కొన్నారు. కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ నాని ఓ బ్యానర్ ను నిర్మించి అందులో సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు కొత్త డైరెక్టర్లను నాని ఇండస్ట్రీకి పరిచయం చేయగా, ఇప్పుడు మౌళి కూడా నాని గోడలో ఓ ఇటుకగా మారాలనుకుంటున్నారు. మౌళి కేవలం యాక్టర్ మాత్రమే కాదు, రైటర్, డైరెక్టర్ కూడా అనే సంగతి అందరికీ తెలుసు. లిటిల్ హార్ట్స్ ప్రమోషన్స్ లో మౌళి తానొక కామెడీ జానర్ స్క్రిప్ట్ పై వర్క్ చేస్తున్నానని కూడా చెప్పడంతో మౌళి కోరిక తీరుతుందా? నాని బ్యానర్ లో మౌళి డైరెక్టర్ గా సినిమా చేస్తారా అనేది ఇప్పుడు అందరికీ ఆశ్చర్యకరంగా మారింది.



# యాక్సిడెంట్ వార్తలు అబద్ధం



అగ్ర కథానాయిక కాజల్ అగర్వాల్‌కు యాక్సిడెంట్ అయిందని పరిస్థితి విషమంగా ఉందంటూ సోషల్ మీడియాలో కొన్ని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిపై కాజల్ స్పందించారు. తాను క్షేమంగానే ఉన్నానని ఆ వార్తలన్నీ రూమర్స్ మాత్రమేనని చెప్పారు. కాజల్‌కు యాక్సిడెంట్ అయిందనే వార్తలు సోమవారం సాయంత్రం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఆందోళన చెందిన అభిమానులు ఆమెను ట్యాగ్ చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. దీనిపై కాజల్ స్పందిస్తూ ఈ వార్తలను ఖండించారు. నిజం చెప్పాలంటే అవి చూసి నేను నవ్వుకున్నాను. ఎందుకంటే ఇంతకుమించిన ఫన్నీ న్యూస్ ఉండదు. అవన్నీ పూర్తి అవాస్తవం. దేవుడి దయ వల్ల నేను క్షేమంగా, సురక్షితంగా ఉన్నాను. ఇలాంటి తప్పుడు వార్తలు నమ్మొద్దు, ప్రచారం కూడా చేయొద్దని మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను. ఇలాంటి ఫేక్ న్యూస్‌లను షేర్ చేసే బదులు ఏవైనా నిజమైన వార్తలను నలుగురితో పంచుకోండి అంటూ నోట్ విడుదల చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613